జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 133 విశాఖపట్నం శుక్రవారం 28 జనవరి 2022 8 పేజీలు వెల : 5.00



# పొత్తు రాజకీయాల్లో కాంగ్రెస్ చిత్తు..

## వ్యూహాలతో దూసుకెళ్తున్న బీజేపీ..

ఢిల్లీ : భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుని శివసేన 25 ఏళు వృథా చేసిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం పేర్కొన్న విషయం తెలిసిందే. శివసేన అధినేత ఠాక్రే.. తన తండ్రి, శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే 96వ జయంతిని పురస్కరించుకుని ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్సిపి, కాంగ్రెస్ పార్టీని కలుపుకొని సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ఉద్ధవ్ ఠాక్రే.. తన పూర్వ మిత్రపక్షమైన బీజెపిపై విరుచుకుపడుతూనే.. తన ప్రధాన హిందూత్వ భావజాలాన్ని వదులుకోమని స్పష్టంచేశారు. ప్రత్యర్థి అయిన బిజెపితో తలపడేందుకు.. కాంగ్రెస్ కు ప్రాంతీయ నాయకుల ముందు లొంగిపోయేలా చేసింది.. అయితే ఇది భారతీయ జనతా పార్టీ జాగ్రత్తగా రూపొందించిన కూటమి వ్యూహం.. జాతీయ రాజకీయాల్లో బలాన్ని ఇచ్చిందని వ్యాసకర్త అజయ్ ఝా రాశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో అజయ్ ఝా కీలక వ్యాసం రాశారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఫిబ్రవరి 10 మరియు మార్చి 7 మధ్య ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో పొత్తులు కీలకాంశంగా మారాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఐదు రాష్ట్రాల్లో విచిత్రమైన పొత్తులు రాజకీయ వేడిని పెంచుతున్నాయి. అంతేకాకుండా ప్రధాన పార్టీలకు సవాళ్లను సైతం విసురుతున్నాయని అజయ్ ఝా పేర్కొన్నారు. విచిత్రమైన పొత్తులు.. మునుపటి క్రూరత్వ చరిత్రను గుర్తుచేస్తున్నాయి. పోలింగ్ జరిగే అన్ని రాష్ట్రాలలో అధికారాన్ని పంచుకోవాలనే ఏకైక ఉద్దేశ్యంతో పలు పార్టీల నాయకులు కలిసి వస్తున్నారు. అయితే గతంలో ఒకరినొకరు భాగస్వాములుగా భావించిన కొందరు విడిపోతున్నారు. కానీ అరుదుగా 25ఏళ్ల పాటు కొనసాగిన స్నేహం.. ఇటీవలి కాలంలో తెగదెంపులైంది. మూడు పార్టీల సంకీర్ణానికి ముఖ్యమంత్రిగా నాయకత్వం వహిస్తున్న మహారాష్ట్ర పాలక పార్టీ శివసేన అధినేత ఉదవ్ ఠాక్రే వ్యాఖ్యలు ఆలోచించేలా చేశాయని అజయ్ ఝా పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# ఆఫ్ఘనిస్తాన్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి..

## మధ్య ఆసియా సదస్సులో ప్రధాని మోడీ..



ఢిల్లీ: ఆఫ్ఘనిస్తాన్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం అభిప్రయపడ్డారు. మధ్య ఆసియా తొలి సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. భారతదేశం-మధ్య ఆసియా దేశాల మధ్య దౌత్య సంబంధాలు 30 ఫలవంతమైన సంవత్సరాలను పూర్తి చేశాయని అన్నారు. గత మూడు దశాబ్దాలలో మా సహకారం అనేక విజయాలను సాధించింది. ఇప్పుడు ఈ కీలక దశలో రాబోయే సంవత్సరాల్లో కూడా మనం ప్రతిష్టాత్మకమైన దృక్పథాన్ని నిర్వచించాలని ఆయన అన్నారు. ప్రాంతీయ భద్రతకు సంబంధించి మనందరికీ ఒకే విధమైన ఆందోళనలు, లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగుతున్న పరిణామాలపై మేమంతా ఆందోళన చెందుతున్నామన్నారు.

**ఆఫ్ఘనిస్తాన్ గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ..** ప్రాంతీయ భద్రత , స్థిరత్వానికి మన పరస్పర సహకారం మరింత ముఖ్యమైనదని అన్నారు. మన సహకారానికి సమర్థవంతమైన నిర్మాణాన్ని అందించడమే రెండవ లక్ష్యం అని ఆయన అన్నారు. ఇది వివిధ స్థాయిలలో వివిధ వాటాదారుల మధ్య నిరంతర సంభాషణ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది. మా సహకారం కోసం ప్రతిష్టాత్మకమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం మూడవ లక్ష్యం. సమీకృత, స్థిరమైన పొరుగు దేశం భారతదేశ దృష్టికి మధ్య ఆసియా కేంద్రమని భారతదేశం తరపున నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను అని ప్రధాని మోదీ అన్నారు. నేటి శిఖరాగ్ర సదస్సు మూడు ప్రధాన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంది. (మిగతా 2లో..)

## పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ అయ్యేలా..

# జాగ్రత్తలు తీసుకోవాలి

## కోవిడ్ నివారణ చర్యలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోవిడ్ నివారణ చర్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కరోనా చికిత్స, వాక్సినేషన్‌పై సీఎం జగన్ సమీక్షించారు. అన్ని జిల్లాల్లో పూర్తిస్థాయిలో వ్యాక్సినేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవిడ్ కేర్ సెంటర్లలో ఉన్నవారికి మంచి సదుపాయాలు ఇవ్వడంతో పాటు ఆస్పత్రుల్లో చేరుతున్నవారిలో అర్హులైన అందరికీ కూడా ఆరోగ్యశ్రీ కింద చికిత్స పూర్తిస్థాయిలో అందించాలన్నారు. కోవిడ్ చికిత్సలో భాగంగా అనుసరించాల్సిన విధానాలపై ఎప్పటికప్పుడు అడ్వైజరీస్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ అమలు తీరు దేశం మొత్తం మాట్లాడుకునేలా ఉండాలని, విప్లవాత్మక చర్యగా మనం ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నామని తెలిపారు. బీమా సంస్థలు రేట్లకన్నా.. ఆరోగ్యశ్రీ కింద చికిత్సలకు మంచి రేట్లు చెల్లిస్తున్నామని, జీఎంపీ ప్రమాణాలున్న మందులనే మనం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇస్తున్నామన్నారు. (మిగతా 2లో..)



## వైసీపీలో కేసినో ప్రకంపనలు

అమరావతి: ఫ్యాన్ పార్టీలో కేసినో వ్యవహారంపై ప్రకంపనలు పుట్టిస్తోంది. కేసినో వ్యవహారంపై టీడీపీ తగ్గేదేలే అంటోంది. కేసినో నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ ప్రతినిధి బృందం గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. కేసినోకు సంబంధించిన పూర్తి ఆధారాలను రాజ్‌భవన్‌లో టీడీపీ అందజేసింది. మంత్రి కొడాలి నానిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసింది. మంత్రి కొడాలి నానిని టార్గెట్ చేస్తూ విపక్షాలు మాటల తూటాలు పేల్చుతున్నాయ్. కేసినో నిర్వహణకు సంబంధించి అనేక ఆధారాలను బహిర్గతం చేసినా.. పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. 10 రోజులుగా కేసినో వ్యవహారంపై ఆందోళనలు చేయడంతో పాటు డీజీపీ గౌతమ్ సవాంగ్, జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇక లాభం లేదనుకున్న టీడీపీ నేతలు రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అస్వస్థత కారణంగా గవర్నర్ హరిచందన్‌ను నేరుగా కలవలేకపోయిన టీడీపీ నేతలు.. ఆయన కార్యదర్శి సిసోడియాను కలిసి కేసినో నిర్వహణకు సంబంధించిన ఆధారాలను అందజేశారు.

## కొడాలి నానిపై చర్యలు తీసుకునే వరకు..

# పోరాటం చేయాలి : చంద్రబాబు



అమరావతి: ఏపీ మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకునే వరకు క్యాసినో వ్యవహారంలో పోరాటం చేయాలని నేతలకు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. టీడీపీ పార్టీ సీనియర్ నేతలతో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వర్చువల్ భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల ప్రక్రియను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు తెలుగు దేశం పార్టీ నేతలు. అధికార వైసీపీ పార్టీ నేతల కనుసన్నల్లోనే జిల్లాల ప్రక్రియ కొనసాగుతుందని పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చారు. క్యాసినో వ్యవహారం, ఉద్యోగుల సమస్యలను పక్కదారి పట్టించేందుకే కొత్త జిల్లాల ప్రక్రియ అని అభిప్రాయపడ్డారు నేతలు. పార్టీకి ఏపీ పూర్వ వైభవం తెచ్చేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు చంద్రబాబు నాయుడు. ప్రభుత్వ ఉద్దేశం ఏదైనా టీడీపీ మాత్రం స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించాలని నేతలకు ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.

# టాటాకు ఎయిరిండియా అప్పగింత ప్రక్రియ పూర్తి



న్యూఢిల్లీ : ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అప్పగించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం గురువారం పూర్తి చేసింది. ఎయిరిండియా-స్పెషల్ పర్పస్ వెహికిల్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని ప్రభుత్వం నోటిఫై చేసింది. దాదాపు 69 సంవత్సరాల తర్వాత సుప్రసిద్ధ “మహారాజా’ను ఇక పూర్తిగా టాటా గ్రూప్ సొంతం చేసుకుంది. శుక్రవారం నుంచి ఎయిరిండియా కార్యకలాపాలు పూర్తిగా టాటా గ్రూప్ ఆధ్వర్యంలోనే జరుగుతాయి. గురువారం ఉదయం ఎయిరిండియా బోర్డు చివరి సమావేశం జరిగింది. టాటా గ్రూప్‌నకు ఈ సంస్థను అప్పగించేందుకు వీలుగా ఈ బోర్డు రాజీనామా చేసింది. ఎయిరిండియా అమ్మకానికి రూ. 18,000 కోట్లకు టాటా గ్రూప్‌తో ప్రభుత్వం గత ఏడాది షేర్ పర్చేజ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేసింది. టాటా గ్రూప్ రూ. 2,700 కోట్లు నగదు రూపంలో ప్రభుత్వానికి చెల్లించి, రూ. 15,300 కోట్ల మేరకు అప్పులను స్వాధీనం చేసుకుంది. ఈ సంస్థను 1932లో టాటా గ్రూప్ స్థాపించిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా స్వాధీనంతో విమానయాన రంగంలో దాదాపు 27 శాతం మార్కెట్ వాటాను కలిగియుండే సంస్థగా టాటా గ్రూప్ మారబోతోంది. అంతకుముందు టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఎయిరిండియా 101 డెస్టినేషన్స్‌కు విమానాలను నడుపుతున్నట్లు 2020నాటి సమాచారం ప్రకారం తెలుస్తోంది. దేశీయంగా 57 గమ్యస్థానాలకు వైమానిక సేవలను అందిస్తోంది. నాలుగు ఖండాల్లోని 33 దేశాలకు కూడా సేవలందిస్తోంది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## మానవబాంబుగా మారి హతమారుస్తా.. సీఎం జగన్‌కు ట్విట్టర్‌లో బెదిరింపు..




రాజమండ్రి: మానవ బాంబుగా మారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అంతమొందిస్తానని ట్విట్టర్‌లో హెచ్చరిక పోస్టింగులు పెట్టిన వ్యక్తిని ఎట్టకేలకు సీఐడీ పోలీసులు గుర్తించారు. ఏపీ సీఐడీ సైబర్ క్రైమ్స్ ఆధ్వర్యంలో నిందితుడిని ఇవ్వాల అరెస్టు చేశారు.కాగా, నిందితుడు రాజమండ్రికి చెందిన రాజుపాలెపు పవన్‌ఫణి అనే వ్యక్తి కన్నాభాయ్ అనే ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఈ పోస్టులు చేసినట్టు పోలీసులు గుర్తించారు.

## ఉత్సవంలా సాంబన్న జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : గుంటూరు లోని బృందావన్ గార్డెన్స్‌లో, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ తెలుగుదేశం నాయకులు చేతుల మీదుగా పోపూరి నరేంద్ర, పలు కుటుంబా లకు రేషన్ ,కూరగాయలు అందించారు.ఎమ్మెల్యే ఏలూరికి, బతుకమ్మ హీరో విజయ్‌భాస్కర్, జబర్దస్త్ అభిరాం,గడ్డం నవిన్ లు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

– తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విష?, బాలరాజు, సతీష్ లు శాలువ, జీడిపప్పు మాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఏలూరికి జ్ఞాపికను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేష్‌బాబు, డాక్టర్ అమృతపాణి, కరణం పున్నయ్య చౌదరి లు



చీరాల(ఒంగోలు) : ఇటీవల హర్యానాలో జరిగిన, ఆల్‌ఇండియా స్థాయి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్ టోర్నమెంట్లో, విశేష ప్రతిభ కనబరిచిన షేక్.నుమైర్‌ను, ప్రోత్సహిస్తున్న అతని తండ్రి ప్రముఖ క్రీడాకారుడు,మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు అయిన హుమయూన్‌కబీర్ లను, ప్రకాశంజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వైసిపి యువనేత వెంకటేష్‌బాబు, డాక్టర్ అమృతపాణి, కరణం పున్నయ్య చౌదరి లు, అభినందించి, బహుమతి అందజేసి అభినందనలు తెలియజేశారు. విశేష ప్రతిభ కనబరిచిన షేక్ నూమైర్ ను, ప్రోత్సహిస్తున్న నుమైర్ తండ్రి హుమాయున్ కబీర్‌ను, ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నుపాటి నాగేశ్వర్ మరియు కె రమేష్,, సురేష్, షాహిద్, పెర్లి నాని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస్ లు అభినందనలు తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో అల్పాహారం పండ్లు పంపిణీ

చీరాల(ఒంగోలు) : గణతంత్ర దినోత్సవసందర్భంగా,వాసవి క్లబ్స్ క్షీరపురి చీరాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, పతాకావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి, విజ యవంతం చేసిన జిల్లా అధికారులు, క్లబ్ ప్రెసిడెంట్స్, సెక్రటరీ, ట్రెజరర్స్ మరియు మిగతాసభ్యులందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసి, క్లబ్ నిర్వహించే సేవాకార్యక్రమాలలో భాగంగా, చీరాల దండుబాట రోడ్డులోని కోటయ్య వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అల్పాహారం, పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు కొంజేటి రఘు, అచ్యుత శ్రీనివాసరావు, రీజినల్ చైర్మన్ శ్రీ రామ్‌నాగేశ్వర కృష?కాంత్, జోనల్ చైర్మన్ కాజా శివప్రసాద్,చార్టర్ ప్రెసిడెంట్ తమ్మన పవన్ కుమార్, ప్రెసిడెంట్స్ కొత్త మోహన్, కొత్త పావని, సాయి, గుగ్గిలం వెంకట సుబ్బారావు, మువ్వల శ్రీరామచంద్రరావు, సెక్రెటరీలు అచ్యుత వెంకటసాయిలక్ష్మికుమారి, అమరా పూర?చంద్రరావు, హనుమంతరావు, ట్రెజరర్ అమర రాఘవరావు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సత్కరించిన నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి నాయకులు



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించేందుకు అమితంగా కృషిచేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని నరసరావుపేటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ 105 సంవత్సరముల మున్సిపాలిటీ చరిత్ర కలిగిన నరసరావుపేట పట్టణం జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అమితంగా కృషిచేశారని కొనియాడారు.అనంతరం నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కోకన్వీనర్ డా.గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట పట్టణం జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎనలేని కృషిచేశారని నరసరావుపేట జిల్లా కు కావలసిన వసతులను త్వరగా కల్పించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట పట్టణం జిల్లా కేంద్రంగా ప్రకటించడంలో నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కృషి మరువలేనిదని నరసరావుపేట వాసుల చిరకాల కోరికైన నరసరావుపేట పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి నాయకులు షేక్ కరిముల్లా,షేక్ బాబావలి,చిరుమామిళ్ళ ఆదినారాయణ,పిడతల రమాదేవి,కాశయ్య,కృష్ణ, రమేష్, జి.పులిరాజు,రమేష్,ఇమ్మానుయేలు,తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ అయ్యేలా.. జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో చేపడుతున్న అనేక కార్యక్రమాలు కాలక్రమేణా దేశానికి తప్పనిసరిగా ఆదర్శనీయంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కనీసం 8–10 రోజులు క్షేత్రస్థాయిలో ఉండి ఆరోగ్యశ్రీ అమలుపై ఆరా తీయాలని ఆరోగ్యశ్రీ సీఈఓకి ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలద్వారా ఆరోగ్యశ్రీ మరింత బలోపేతం చేయాలని సీఎం జగన్ సూచించారు.

రాష్ట్రంలో కోవిడ్ విస్తరణ పరిస్థితులను వివరించిన అధికారులు

కేసులు నమోదు అవుతున్నా ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం ఉన్నవారి సంఖ్య చాలా స్వల్పంగా ఉందని తెలిపిన అధికారులు

ఆస్పత్రుల్లో చేరుతున్నవారు కూడా దాదాపు చికిత్సతో కోలుకుంటున్నారని తెలిపిన అధికారులు

క్రమంగా పాజిటివిటీ రేటు కూడా తగ్గుముఖం పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయన్న అధికారులు

1.06లక్షలకుపైగా కేసుల్లో కేవలం 2709 మందే ఆస్పత్రుల్లో చేరారని తెలిపిన అధికారులు

ఇందులో ఐసీయూలో చేరిన వారు కేవలం 287 మంది మాత్రమేనని దాదాపుగా వీళ్లుకూడా కోలుకుంటున్నారని తెలిపిన అధికారులు

ఆస్పత్రుల్లో చేరినవారికి కూడా 93శాతం మంది ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్నారని తెలిపిన అధికారులు

18 ఏళ్ల పైబడ్డ వారికి 90.34 శాతం మందికి రెండు డోసుల వాక్సినేషన్ పూర్తయ్యిందన్న అధికారులు

15 నుంచి 18 ఏళ్ల మధ్యనున్నవారికి 98.91శాతం మొదటి డోస్ పూర్తయ్యిందన్న అధికారులు

## ఆఫ్ఘనిస్తాన్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి..

(మొదటి పేజీ తరువాయి)

**మధ్య ఆసియాలో భారత్ బలోపేతం**

మధ్య ఆసియాలో పెరుగుతున్న చైనా కార్యకలాపాలను ఆపాలన్నది భారత్ ఉద్దేశం. ఇటీవల, చైనా ఈ ప్రాంతంలో సహాయంగా %వి% 500 మిలియన్ల సహాయాన్ని పంపింది. ఇప్పటివరకు భారతదేశం-మధ్య ఆసియా సంభాషణలో విదేశాంగ మంత్రుల స్థాయిలో ఐదు దేశాలతో భారతదేశం సమావేశ యంత్రాంగాన్ని జరిగింది. గత నెల, న్యూఢిల్లీ ఈ ఫార్మాట్‌లో మూడో సమావేశానికి కూడా ఆతిథ్యం ఇచ్చింది. అదనంగా, మొత్తం ఐదు మధ్య ఆసియా దేశాల జాతీయ భద్రతా అధికారులు నవంబర్ 2021లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఢిల్లీ ప్రాంతీయ భద్రతా సంభాషణలో పాల్గొన్నారు. అదే సమయంలో కరోనా ముప్పు లేకుండి ఉంటే.. రిపబ్లిక్ డే పరేడ్‌కు కజకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షులు ముఖ్య అతిథిగా భారతదేశానికి వచ్చి ఉండేవారు.

**మధ్య ఆసియాపై చైనా ఎందుకు ఆసక్తి చూపుతోంది**

అదే సమయంలో మధ్య ఆసియాలో భారతదేశం పెరుగుతున్న శక్తి కారణంగా చైనాలో కలకలం రేగుతోంది. అందుకే చైనా ఇక్కడ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. చైనా ఈ ప్రాంతాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా ముఖ్యమైనదిగా పరిగణిస్తుంది. ఎందుకంటే ఇది దాని బెల్ట్.. రోడ్ ఇనిషియేటివ్‌కు చాలా ముఖ్యమైనది. చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ ఈ ప్రాంతంలోని దేశాల నుండి మరింత నాణ్యమైన వస్తువులు.. వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటామని.. 2030 నాటికి ఇరుపక్షాల మధ్య వాణిజ్యాన్ని 70 బిలియన్ డాలర్లకు పెంచడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. 2018 నాటికి ఐదు మధ్య ఆసియా దేశాలతో చైనా వాణిజ్యం 40 బిలియన్ డాలర్లు దాటింది.

## టిడ్కో అపార్ట్మెంట్లలో ఎలా నివసించాలి అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే



కావలి, జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని మద్దూరుపాడు లో నిర్మించిన టిట్కో అపార్ట్ మెంట్ లను గురువారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ అపార్ట్ మెంట్ లను చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో నిర్మించారని ఇక్కడ ప్రజలు ఎలా నివశిస్తారని అధికారులను ప్రశ్నించారు. ఉప్పు నీటితో ప్రజలు ఎలా దాహార్తిని తీర్చుకుంటారని ప్రశ్నల వర్షం కురిపించారు. డ్రైనేజీ కాలువలు సౌకర్యం లేదని వర్షం పడితే నాలుగడుగులు అపార్ట్మెంట్ చుట్టూ వర్షపు నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీంతో అధికారులు పలు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తడబడి పోయారు.

## డిసెంబర్ నెల జీతం పాత పిఆర్సి ప్రకారం చెల్లించాలి

**యస్టీయూ నాయకులు మున్సిపల్ కమిషనర్ కి వినతి**



చిలకలూరిపేట:(ప్రజా పాలన) మున్సిపల్ ఉపాధ్యాయులకు డిసెంబర్ నెల జీతం పాత పీఆర్సీ స్కేల్స్ ప్రకారం జీతం జమచేయాలని యస్టీయూ పట్టణశాఖ అద్వర్యం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.పట్టణ అధ్యక్షులు మేకల.కోటేశ్వరరావు,ప్రధానకార్యదర్శి షేక్ జమ్షీర్ బాష,జిల్లాకార్యదర్శి వినుకొండ.అక్కయ్య,రాష్ట్రకమిటి కన్వీనర్ పోటు.శ్రీనివాసరావు,పట్టణ నాయకులు,కె.ఏడుకొండలు, యం.రామాంజనేయులు,షేక్ .ఫరీసా,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పీఆర్సీసాధనాసమిటి రాష్ట్రశాఖ విడుదలచేసిన లేఖలను వ్యక్తిగతంగా సమర్పించడం జరిగింది.జనవరి నెలలోచెల్లించువేతనం పీఆర్సీ 2015.నూతన డి.ఏ మంజూరు 7బి2021ప్రకారం ఇవ్వవలసినదిగా మా వ్యక్తిగత సమ్మతి లేకుండా నూతన స్కేల్స్ మంజూరుచేయవద్దని లేఖ ద్వారా సమర్పించడం జరిగింది.

## కొండచరియలు విరిగిపడటంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి మూసివేత



న్యూఢిల్లీ: కొండచరియలు విరిగిపడటంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి మూసివేసినట్లు బుధవారం రోజు విశ్వసనీయ వర్గాలు పీటీఐకి తెలిపాయి. రాంబన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తుల్‌బాగ్ సమీపంలోని లోయలో ట్రక్కు బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. బుధవారం రాత్రి రాంబన్‌లోని బనిహాల్ అధికారులు తెలిపారు. 270 కిలోమీటర్ల పొడవు ఉన్న ఆల్-వెదర్ రహదారి కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతోంది. దుగ్గి పుల్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో రహదారిని మూసి వేయబడిందని అధికారులు తెలిపారు.

### ముఖ్యమంత్రి జగన్ చొరవతో ఆర్యవైశ్యులకు గుర్తింపు

చీరాల(ఒంగోలు) : అగ్రవరా ?లలోని పేద మహిళలకు, రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచే కార్యక్రమంలో భాగంగా, వారి ఆర్థికసాధికారత కోసం వైఎస్‌ఆర్ సీపీ నేస్తం పేరుతో కొత్త పథకం శ్రీకారం చుట్టడం హర్షణీయమని, చీరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యద ర్శులు ఏ.శ్రీనివాస రావు, వలివేటి రాము, మహిళా విభాగం ప్రతినిధి గుగ్గిలం.లలిత లు ఆనందం వ్యక్తంచేశారు. నేటివరకు ఏ ప్రభుత్వం, పేద ఆర్యవైశ్యమహి ళలను పట్టించుకోలేదని, వైఎస్‌ఆర్ ఈబీసీ నేస్తం, పేద ఆర్యవైశ్యులకు కొండంత అండగా నిలుస్తుంద న్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం. ప్రసాద్‌కు, చీరాల మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగంల ఆధ్వర్యంలో,కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొత్తు రాజకీయాల్లో కాంగ్రెస్ చిత్తు..

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఇలా వ్యాఖ్యానించడం బిజెపీతో పొత్తు పెట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేను అవమానించడమేనని.. పేర్కొన్నారు. తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చేందుకు ఉద్ధవ్‌కు బీజేపీ ఎన్నో అవకాశాలను కల్పించింది. తద్వారా 2014 రాష్ట్ర ఎన్నికల నాటికి శివసేన ప్రధాన పార్టీగా అవతరించింది. అలా బీజేపీ-శివసేన రెండు కలిసి ఎక్కువ సీట్లు గెలుచుకున్నాయి. దేవేంద్ర ఫడ్నవీస్ రాష్ట్రంలో బీజేపీ మొదటి ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. 2019 రాష్ట్ర ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవి కోసం ఉదవ్ ఠాక్రే డిమాండ్ చేయడం.. బిజెపి నిరాకరించడం లాంటి పరిస్థితులు చూశాం. ఆతర్వాత కూటమిని రద్దు చేశారు. ఈ క్రమంలో ఠాక్రే.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి.. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శివసేన జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టడం కాస్త ఆలోచించాల్సిన విషయం. 1996లో శిరోమణి అకాలీదళ్, కలిసి వచ్చినప్పుడు పంజాబ్‌లో ఇలాంటి కూటమి పుట్టింది. వారు సహజ మిత్రులుగా కూడా కనిపించారు. అకాలీ రాజకీయాలు గురుద్వారాలు-సిక్కుల చుట్టూ తిరుగుతాయి. %దీజీూ% హిందువుల పార్టీగా ప్రచారం చేసింది. 2017లో రాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసే వరకు కూటమి బాగా పనిచేసింది. 2019లో బిజెపి నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం నుండి శివసేన, ఆ తర్వాత వ్యవసాయ చట్టాలపై పోరులో అకాలీదళ్ తెగదెంపులు చేసుకుంది. అకాలీలు ఇప్పుడు బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తు పెట్టుకుని ఫిబ్రవరి 20న పంజాబ్ ఎన్నికలకు వెళుతున్నారు. అయితే బీజేపీ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ పంజాబ్ లోక్ కాంగ్రెస్, విడిపోయిన శిరోమణి అకాలీదళ్ (సంయుక్త్)తో చేతులు కలిపింది. శిరోమణి అకాలీదళ్‌తో పొత్తు పెట్టుకుని ఆ పార్టీ చేయలేని పని, పంజాబ్ కూటమిలో బీజేపీ పెద్దన్నగా అవతరించింది. రాష్ట్రంలో %దీజీూ% సంస్థాగతంగా బలహీనంగా ఉంది. ఈ కూటమి ఇప్పుడు మేలు చేసినా.. చేయకపోయిన.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీజేపీ ప్లాన్ రచించింది.బీజేపీ బలాన్ని పెంచుకునేందుకు వ్యూహంతో ప్రాంతీయ పార్టీలతో పొత్తును కొనసాగిస్తోంది. అయితే.. మనుగడ కోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాల ముందు సాగిలపడుతోంది. ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండంకెల సీట్లు దాటడం కూడా కష్టమే.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా విఫలయత్నం చేసేందుకు ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్‌తో, పొరుగున ఉన్న బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్‌తో కలిసి పయనిస్తూ.. వారి ముందు లొంగిపోతోంది. ఫలితంగా బీజేపీ వ్యూహాలతో కాంగ్రెస్ ప్రభావం కూడా తగ్గుతోంది. అయితే.. ముందుచూపు లేకపోవడం కూడా పశ్చిమ బెంగాల్, తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ దాదాపు పతనానికి దారితీసింది. ఎందుకంటే అది గతంలో పాలించిన రెండు రాష్ట్రాల్లో తన మిత్రపక్షాలను మారుస్తూ వచ్చింది. ఇలా చేయడం వల్ల పశ్చిమ బెంగాల్‌లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ద్రవిడ మున్నేట్ర కజగం దయతో ప్రస్తుతం తమిళనాడులో అధికారాన్ని పంచుకుంది. అయితే.. బీహార్ ఎన్నికల్లో అనుసరించిన మాదిరిగానే.. బీజేపీ తన మిత్రపక్షాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటోంది. ఇలానే గోవా, పంజాబ్ లలో పొత్తులను నిర్ణయించుకుంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తన పొరపాట్లను గ్రహించి, తన వ్యూహాన్ని సవరించుకోకుంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఎదురీత తప్పదు

# సంక్షేమాన్ని కళ్లుండి చూడలేని స్థితిలో టీడీపీ

## వారి బలమేంటో 'కుప్పం'లో తేలిపోయింది

## కార్పొరేషన్ ఎన్నికల్లో ఎవ్వరి సత్తా ఏమిటో తేల్చుకుందాం

## వైకాపా సీనియర్ నాయకులు అజ్జరపు హెచ్చరిక



రాజమహేంద్రవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి 27: రాష్ట్రంలో గత మూడేళ్లుగా జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కళ్లుండి చూడలేని స్థితిలో తెలుగుదేశం పార్టీ ఉందని మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్జరపు వాసు పేర్కొన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అజ్జరపు వాసు మాట్లాడారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసిన ఘనత తమ నాయకుడిదేనని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందుకున్న ప్రజలను అడిగితే టీడీపీ నాయకులకు తెలుస్తాదని అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను గుర్తించే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మరచిపోయి టీడీపీ నాయకులు విమర్శలు చేయడం దారుణమన్నారు. అయినా నిరంతరం 14 ఏళ్లు ముఖ్యమంత్రి అని గొప్పలు చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు 'కుప్పం' మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతోనైనా గుణపాఠం తెచ్చుకోవాల్సిన తెలుగుదేశం నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అవాకులు..చవాకులు పేలుతున్నారని అన్నారు. రాజమండ్రి తెలుగుదేశం పార్టీకి అడ్డా అంటున్న నాయకులు ఇక్కడ ఉన్నది వాపును బలుపు అనుకోవడం పొరపాటు అని గుర్తుంచుకోవాలని సలహా ఇచ్చారు. గత మూడేళ్ల కాలంలో రాజమహేంద్రవరం నగరంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కళ్లదుటే కన్పిస్తున్నా అభివృద్ధి లేదని చేస్తున్న ఆరోపణలకు అర్థం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్‌గా రూ.125 కోట్లను రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నగరంలో పలు జంక్షన్ల అభివృద్ధి, సెంట్రల్ డివైడర్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి కార్యక్రమాలతోపాటు, నగరానికి చెందిన సుమారు 40 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి ఆయా లబ్ధిదారులకు పక్కా గృహాలను నిర్మిస్తున్న తీరును తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాజమహేంద్రవరం నగరంలో ఎవ్వరి సత్తా ఏమిటో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తేల్చుకునేందుకు వైకాపా శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, రాజమహేంద్రవరం నగరం వైకాపా అడ్డా అని కార్పొరేషన్ ఎన్నికల్లో తేల్చడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అవాకులు. చవాకులు పేలితో వైకాపా శ్రేణులు సహించరని, ఇదే పంథాలో విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని అజ్జరపు వాసు హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు సప్పా ఆదినారాయణ, రేగుళ్ల శ్రీధర్, గుడాల ప్రసాద్, కర్రి సతీష్, మణికంఠ రెడ్డి, విజ్జిన మధు, సుధాకర్, ప్రసన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ. 2005 రాష్ట్ర నూతన, కమిటీ

## విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పాడ రామకృష్ణ



విజయనగరం: ప్రజాపాలన ప్రతినిధి:ఆర్.టి.ఐ. 2005 రాష్ట్ర నూతన కమిటీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పాడ రామకృష్ణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బీహెచ్ సుమిత్రానందన్ తెలిపారు ఆరుగురు కమిటీ సభ్యులతో ఆయన జాయిన్ అయ్యారు జనవరి 29 శనివారం విజయనగరం జిల్లాలో సమావేశం మరియు అవగాహన సదస్సు నిర్వహిస్తానని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. విజయనగరం జిల్లా సమావేశాల్లో రాష్ట్ర స్టేట్ నూతన కమిటీ సమావేశం తేదీ వివరాలు ప్రకటిస్తామని రాష్ట్ర అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ తెలిపారు.

## కోనసీమ జిల్లాను అంబేద్కర్ జిల్లాగా నామకరణం చెయ్యాలి



అమరావతి : ప్రజాపాలన ప్రతినిధి : జనవరి 27 :రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో విభజన నేపథ్యంలో తూర్పుగోదావరి మూడు జిల్లాలు చేయడం ,విలీన మండలాల గిరిజన ప్రజలు అరకు లో విలీన అవ్వడం ,కోనసీమ జిల్లాకు అంబెద్కర్ జిల్లా గా నామకరణం చెయ్యాలని సిపిఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు నాయకత్వంలో జిల్లా బృందం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె .రామకృష్ణ ,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య లను సిపిఐ రాష్ట్ర కార్యాలయములో గురువారం ఉదయం వారితో కలిసి జిల్లా లో వున్నా సమస్యలను వారికీ వివరించారు. ఈ సంధర్భానంగా %ఖ%.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యపథంగా జిల్లాల విభజన సమస్యలపై ఫిబ్రవరి 8 న రాష్ట్ర కార్యవర్గం లో చర్చితామని ఆయన అన్నారు. కోనసీమ జిల్లాను అంబెద్కర్ జిల్లా గా నామకరణం చేయాలనీ నేను ముఖ్యమంత్రి కి లేఖ వ్రాస్తానని అన్నారు. జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ తూర్పుగోదావరి లో చిన్న చిన్న మార్పులు చేయాలనీ విలీన నాలుగు మండలాలు ప్రజలు పాడేరు వెళ్లాలంటే ప్రజలు అవస్థలు పడతారని అన్నారు. దీనిపై ప్రభుత్వం పునారోలానా చేయాలనీఅన్నారు. మండపేట,తాళ్లరేవు,పెదపూడి,గోకవరం తదితర ప్రాంతాలలో సమస్యలు ఉన్నాయని అన్నారు .వీటి పై జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రాలు అందచేస్తామన్నారు. ఈ బృందంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నల్లా రామారావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుండ్రపు రాంబాబు,వంగమూడి కొండలరావు,సమితి సభ్యులు బొమ్మసాని రవిచంద్ర తదితరులు పాల్గున్నారు .

## నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నూతనంగా ఏర్పాటు చేయనున్న నరసాపురం జిల్లాకు జిల్లా కేంద్రంగా నరసాపురంను ప్రకటించాలని కోరుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ కు వినతిపత్రం అందజేశారు. కోవిడ్ నిబంధనలలో భాగంగా కేవలం ఇద్దరికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనమాల శ్రీనివాస్, పట్టణ బీసీ ప్రధానకార్యదర్శి కొప్పాడ సత్యనారాయణలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఈపోరాటంలో భాగస్వామ్యులు కావాలని ఎట్టి పరిస్థితిలోనూ జిల్లా కేంద్రం నర్సాపురంలోనే ఉండాలని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కట్టుంగ నరేష్, దొంగ మురళి, కొల్లాటి సాంబమూర్తి రాజు, భూషిమ్ శంకర్, కొల్లు దుర్గారావు, రాజులపూడి సుదీర్, గాడి పాండురంగారావు.కోలా కనకరాజు, కొప్పాడ అనంత, అంద్రాజు శ్రీనివాస్, సింగారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం నాడు పార్లమెంట్ జిల్లాల ప్రకటన శుభపరిణామం: రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి :పార్లమెంట్ జిల్లాల ప్రకటన చేసిన రాష్ట్రప్రభుత్వానికి అభినందనలు తెలిపిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్.ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయంగా చెప్పవచ్చు. జిల్లా చిన్నది అవ్వడం వలన పరిపాలన సులభతరం అవుతుంది. అని, గ్రామ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ వరకు జరిగే పనులు మన కనుసన్నలలో ఉంటుంది అని తెలిపారు.పార్లమెంట్ జిల్లా ఏర్పాటు చేయడం వలన ఎన్నో లాభాలు వుంటాయని దూరదృష్టి తో మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై యస్ జగన్మోహనరెడ్డి అలోచించి ముందుకు వెళుతున్నారు అని, ప్రతీ పథకం పరదర్శకతో ప్రజలకు చేరువ అవుతుంది అని తెలిపారు. అదే విధముగా రాజమండ్రి పార్లమెంట్ జిల్లా గోదావరి నది తూర్పు పశ్చిమ జిల్లా మధ్యలో ఉండటం, అలాగే కేంద్రం నుండి వచ్చే నిధులు నిరూపయోగము గా వెనుకకు వెళ్లకుండా మాచింగ్ గ్రాంట్స్ తో వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఎంపీ భరత్ తెలిపారు.ఈ నిర్ణయం గణతంత్ర దినోత్సవం నాడు తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలుపుతూ, తూర్పుగోదావరి జిల్లా ని గోదావరి జిల్లా గా పేరును మార్చవలసిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తాను అని ఎంపీ భరత్ తన ప్రకటన లో పేర్కొన్నారు. ఈ జిల్లా ఏర్పాటు వలన ప్రత్యక్షముగా పరోక్షముగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని దీని వలన నిరోద్యోగ సమస్య ను కొంతవరకు తీర్చవచ్చని తెలిపారు. మరొకసారి ఈ గణతంత్ర దినోత్సవం నాడు ఈ ప్రత్యేకపార్లమెంట్ జిల్లాల ఏర్పాటు ఒక మంచి శుభపరిణామమని ఎంపీ భరత్ తెలిపారు.


## పేద ప్రజల సంక్షేమం కోసం సీతారామశాస్త్రి ఎనలేని కృషి





ప్రజా పాలన సత్తైనపల్లి: సత్తెనపల్లి మాజీ సర్పంచ్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ చతుర్వేదుల సీతారామ శాస్త్రి 52వ వర్ధంతి సందర్భంగా తాలూకా సెంటర్ లోనే శాస్త్రి విగ్రహానికి శాస్త్రి. ముని మనవడు యువ న్యాయవాది సాదు సాంబకైలాస పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద్ద కరీముల్లా మాట్లాడుతూ శాస్త్రి పేద ప్రజల కోసం సత్తైనపల్లి పట్టణంలో కలరా వచ్చినప్పుడు అనేక వీధుల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలను ఆదుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజుపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, స్థానిక ప్రముఖ న్యాయవాదులు,బగ్గి నరసింహారావు,ఆర్.శివనాగేశ్వరావు,పట్టణ ప్రముఖ వ్యాపారి. నరిశెట్టి తాండవ కృష్ణ,ఏఐటీయూసీ అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.కె మస్తాన్ వలి, రాజువరపు నరసింహారావు, అంచుల సాంబశివరావు, రాంబాబు, నానిబాబు, పాకాలపాడురెడ్డి,సి.హచ్ రమేష్.ఈ కార్యక్రమంలో శాస్త్రి అభిమానులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని మాతృశ్రీ మెల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి బోటు చుట్టూ రోడ్డు నిర్మాణం




రాజు పాలెం ప్రజపాలన : మండలంలోని అనుపాలెం గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సర్పంచ్ సాని కొమ్ము వెంకట సుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా సర్పంచి శ్రీనివాస్ రెడ్డి కామ గ్రామ పెద్దల సహకారంతో ఈ ఆలయం చుట్టూ సి సి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు దీంతో ఆలయ అభివృద్ధి తో పాటు భక్తుల సౌకర్యార్థం నిమిత్తం ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల %భ్రుజ% దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి %వీ్రా% తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు మర్రి సుబ్బారెడ్డి అంచులవారిపాలెం సర్పంచ్ అంచుల రామాంజనేయులు పశ్యావుల నరసింహారావు గారు,గ్రామ %జ్రూ% నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట జిల్లాను గుర్రంజాషువా జిల్లాగా ప్రకటించాలి: ఎమ్మార్పీఎస్



నరసరావుపేట. ప్రజాపాలన :కాబోయే నరసరావుపేట జిల్లాను గుర్రం జాషువా జిల్లాగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నరసరావుపేట లోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో త్వరలో నరసరావుపేట జిల్లా కాబోతుంది కాబట్టి నరసరావుపేట కు గుర్రం జాషువా జిల్లాగా పేరు పెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి నరసరావుపేటకు గుర్రం జాషువా జిల్లా గా పేరు పెట్టాలని ఆయనకు వినతి పత్రం ఇవ్వడంంజరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వం దుష్టికి తెలియపరుస్తానని హామీ ఇవ్వడం జరిగింద అని తెలిపారు అనంతరం ఆర్ డి ఓ ఆఫీస్ లో సి ఇ ఓ కి కూడా నరసరావుపేట ను గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతి పత్రం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది వారు స్పందించి నేను పై అధికారులకు తెలియపరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో %మీ్రా% నాయకులు మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు. మాజీ జిల్లా అధికార ప్రతినిధి కనుమూరి కోటేశ్వరావు మాదిగ. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల ఆనంద్ మాదిగ. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మల్లవరపు బాబు మాదిగ. నరసరావుపేట టౌన్ ఇంచార్జి. గుండాల నగేష్ మాదిగ. నరసరావుపేట మండల అధ్యక్షుడు. రావినూతల కోటేశ్వరావు మాదిగ. రొంపిచర్ల మండల అధ్యక్షుడు. మక్కెన పుట్టయ్య మాదిగ. వినుకొండ ఇంచార్జి. చిరుగురి నాగరాజు మాదిగ. సోషల్ మీడియా ఇంచార్జి. నూనె చంటి మాదిగ.అలాగే %వీ్రా% నాయుకులు మధు మాదిగ. జానీ మాదిగ. వరుణ్ మాదిగ.జేయరా వు మాదిగ. రాజు మాదిగ. సంతోష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 28, జనవరి 2022

## మన చేతుల్లోనే... చేతల్లోనే...

ఒక దుర్వార్త... ఆ వెంటనే ఓ శుభవార్త. కరోనాపై దేశంలో తాజాగా వినిపిస్తున్న విషయాలివి. విజృంభిస్తున్న కరోనా మూడోవేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ ఇప్పుడు సామాజిక వ్యాప్తి దశలో ఉందని 'ఇన్సాకాగ్' (ఇండియన్ సార్స్-కోవ్2 జీనోమిక్స్ సీక్వెన్సింగ్ కన్సార్టియమ్) ఆదివారం హెచ్చరించింది. కరోనా ప్రమాద స్థాయి ఇప్పటికీ అలానే ఉందనీ అప్రమత్తం చేస్తోంది. ఇది ఎవరూ ఇష్టపడని వార్త. కాగా, భయపెడుతున్న ఈ థర్డ్ వేవ్‌కు ఫిబ్రవరి మధ్యకల్లా తెరపడుతుందని ప్రభుత్వ వర్గాల తాజా మాట. ప్రతి ఇంటా ఒకరికి ఇద్దరు జ్వరం, జలుబు లాంటి కరోనా లక్షణా లతో బాధ పడుతున్న వేళ ఇది చెవికి ఇంపైన మాట. రానున్న పక్షం రోజుల్లో ఈ వేవ్ తారస్థాయికి చేరుతుందనే ఐఐటీ మద్రాసు ప్రాథమిక అంచనాతో అప్రమత్తత తప్పనిసరి అని అర్థమవుతోంది. గత తొమ్మిదివారాల్లో ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల మంది ఒమిక్రాన్ బారినపడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్క. 170కి పైగా దేశాలకు పాకిన ఈ వేరియంట్, వేవ్ విస్తృతికి ఇదే ఉదాహరణ. అలాగే, ఒమిక్రాన్ పోతే ఇక ప్రపంచానికి కరోనా పీడ విరగడ అయినట్టేనని అందరిలో నెలకొంటున్న ఉదాసీనత పెద్ద పొరపాటు. ఒమిక్రాన్ తర్వాత మరిన్ని కొత్త వేరియంట్లు రావ చ్చంటూ డబ్ల్యూహెచ్ఓ చేసిన తాజా ప్రకటన ఓ పారాహుషార్. మన దేశంలో ఇప్పటికీ రోజుకు 3 లక్షల కేసుల పైనే వస్తున్నాయి. పాజిటివిటీ రేటు 20కి పైనే ఉంది. ఢిల్లీ, ముంబయ్ లాంటి నగరాల్లో ముందుగానే తడాఖా చూపిన థర్డ్ వేవ్ అక్కడ కాస్తంత తగ్గుముఖం పట్టినా, దేశంలోని పలుచోట్ల, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడు విస్తరిస్తూ ఉండడం ఆందోళనకరం. వేర్వేరు భౌగోళిక పరిస్థితులున్న విశాల భారతావనిలో అంతటా ఒకేసారి కరోనా ఉద్ధృతి కనిపించి, ఒకేసారి తగ్గి పోదనే విషయం గమనంలో ఉంచుకోవడం అవసరం. పెరుగుతున్న కేసులతో వైద్యం మొదలు అన్ని రంగాల్లో సిబ్బంది తగ్గి, పని ఒత్తిడి పెరుగు తుండడం మరో పెద్ద చిక్కు. ఒక పక్క డెల్టా ప్రభావం పూర్తిగా పోలేదనీ, నూటికి 10 - 20 కేసులు ఆ వేరియంట్‌వీ ఉన్నాయనీ ఓ అంచనా. డెల్టా ఉండగానే ఒమిక్రాన్ విరుచుకుపడుతోంది గనక రెండిందాలా జాగ్రత్త తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లోనూ దేశంలో ఇప్పటికి 162 కోట్లకు పైగా కరోనా టీకా డోసులు వేయడం సంతోషకరం. దేశంలో 15 ఏళ్ళ పైబడినవారిలో ఇప్పటికి 67.2 శాతం మందికి పూర్తిగా, 91.3 శాతం మందికి కనీసం ఒక డోసు వేసినట్టు లెక్క. కానీ, దురదృష్టవశాత్తూ లోటుపాట్లూ లేకపోలేదు. తొలి డోసే వేస్తున్నా, రెండో డోసు టీకా వేస్తున్నట్టు సర్టిఫికెట్లలో నమోదు చేయడం లాంటి వార్తలు రాజధానుల్లో సైతం రావడం నివ్వెరపరుస్తోంది. చిత్తశుద్ధి లేకుండా లెక్క ల్లోనే టీకా డోసులు చూపించడమనే తప్పిదానికి పాల్పడితే, అది మొదటికే మోసం తెస్తుంది. ప్రతి ఒక్కరూ టీకాలు వేయించుకుంటే తప్ప, ఏ ఒక్కరూ సురక్షితం కాదని ప్రపంచమే ఘోషిస్తున్న వేళ కాకి లెక్కలకు దిగితే కష్టం. జనాన్ని మోసం చేయచ్చేమో కానీ, జాలి లేని మహమ్మారిని మోసం చేయలేం. జీవనం దెబ్బతినకుండా ప్రజల్లో, ఆర్థిక వ్యవస్థలో ధైర్యం కలిగించాల్సింది పాలకులైతే, మహమ్మారిని సైతం జయించగలమని ఆత్మవిశ్వాసం ప్రోది చేయాల్సింది వైద్యనిపుణులు. రోజుకో మాట, పూటకో రకం ప్రోటోకాల్... సందేహాలకు దారి తీస్తున్నాయి. మోల్నుపిరావర్ లాంటి ఔష ధాల వాడకంపై వచ్చిన పరస్పర భిన్నమైన ఆదేశాలే అందుకు నిదర్శనం. కోట్ల జనాభా కారణంగా రోగానికి సత్వర చికిత్సపై పరిశోధకులపై ఒత్తిడి ఉండడం సహజమే కానీ, పరిశోధనా ఫలితాలు మన అవసరాలకు తగ్గట్టుగానే ఉండాలని ఒత్తిడి పెడితే సరి కాదు. సెకండ్ వేవ్‌లో లాగా థర్డ్ వేవ్‌లో ఆక్సిజన్ అవసరం రాకపోవడం సంతోషించాల్సిందే. కానీ, ఒమిక్రాన్ సాధారణ జ్వరం - జలుబు లాంటిదేననీ, మహమ్మారి కాస్తా మామూలు జలుబులా మారిపోతోందనీ అతి ప్రచారం నిర్లక్ష్యానికి బాటలు వేస్తోంది. పాక్షిక నిజమైన ఆ ప్రచారాన్ని పట్టుకొని, అశ్రద్ధ చూపితే అది ప్రమాదమని నిపుణుల మాట. మరి, ఈ సీరియస్ విషయం జనంలోకి మొదటి ప్రచారమంత బలంగా వెళుతోందా అన్నది ప్రశ్న. తొందరపడి ముందే కూసిన కోయిలలా చేస్తే కష్టం, నష్టం మనకే! మన దేశంలో కరోనా మొదటి వేవ్‌కు కారణమైన ఆల్ఫా వేరియంట్ కన్నా, రెండో వేవ్‌కు కారణమైన డెల్టా వేరియంట్ తీవ్రత ఎక్కువ చూపింది. 18 ఉత్పరివర్తనాలున్న డెల్టాతో పోలిస్తే, 50 మ్యుటేషన్లున్న ఒమిక్రాన్ 70 రెట్లు అధికంగా వ్యాపిస్తోంది. ఇప్పుడు ఒమిక్రాన్‌తో ప్రాణహాని లేదని నిర్లక్ష్యంగా తిరిగి, వ్యాప్తిని పెరగనిస్తే చిక్కే. ఒమిక్రాన్ నుంచి కొత్త వేరియంట్లు తలెత్తే ప్రమాదం ఉంది. టీకా వేసుకున్నా సరే దెబ్బ కొడుతున్న ఒమిక్రాన్‌తో పోలిస్తే, ఆ కొత్తవి మునుపటి డెల్టాలా తీవ్రమైనవి కావచ్చని వైద్యుల హెచ్చరిక. అందుకే, థర్డ్ వేవ్ విజృంభణ వేళ అలకు ఎదురెళ్ళ కుండా, తల వంచుకొని తప్పించుకోవాలి. చేజేతులా కొత్త వేరియంట్‌కు కారణం కారాదు. కరోనా అనంతర దీర్ఘకాలిక కోవిడ్ ఇబ్బందులుంటాయనీ విస్మరించరాదు. కరోనా లెక్కల్లో మనం ఒక అంకె మాత్రమే. కానీ, మన కుటుంబానికి... మనమే సర్వస్వం. తోటివారి పట్ల కూడా బాధ్యతతో కరోనా జాగ్రత్తలు పాటించడమే ప్రస్తుత కర్తవ్యం. ఆఫ్రికాలోని కెన్యా, నైజీరియా లాంటి మధ్యాదాయ దేశాల్లో సైతం టీకాకరణ 10 శాతం లోపలే అయింది. ఈ ఏడాది మధ్యకల్లా ప్రతి దేశంలో కనీసం 70 శాతం జనాభాకు టీకాలేయడం పూర్తయితేనే, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థ సురక్షితం!

# చరిత్రను కూడా చెరపడితే!




దేశం ఆయన సేవలను గుర్తించి పద్మభూషణ్ ఇచ్చింది కానీ, కాంగ్రెస్ వారికి మాత్రం ఆయన పనికిరాకుండా పోయాడు-.. అని గులాం నబీ ఆజాద్ గురించి కపిల్ సిబల్ నిష్ఠూరంగా అన్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడికి ఉన్నత పౌరపురస్కారం ఇవ్వడంలో కేంద్ర అధికారపార్టీ ఇష్టాఇష్టాలు ఉండవు అనుకునేంత నిష్పక్షపాత వాతావరణం దేశంలో లేదు కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడానికో, కశ్మీర్‌లో ముందు జరిగే పరిణామాలకు అనువుగా పనికివస్తాడన్న ఆలోచనతోనో కేంద్రం ఈ పురస్కారం ఇచ్చి ఉండవచ్చు. అలాగని, గులాం నబీ ఆజాద్ అర్హతల గురించి పెద్ద చర్చ అక్కరలేదు. రాజకీయరంగం నుంచి పద్మపురస్కారాలు అందుకునేవారికి ఆజాద్ కంటె మించిన యోగ్యతలు ఉండడం అరుదుగానే చూస్తాము. ఒక సంక్షుభిత రాష్ట్రం నుంచి వచ్చి సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో విజయవంతంగా కొనసాగగలగడం చిన్న విషయమేమీ కాదు. ఘోరమైన ఓటమి పొందిన కాంగ్రెస్‌ను ఎంత హేళన చేస్తూ వచ్చినా, ఆ పక్షానికి చెందిన ప్రతిష్ఠాత్మక వ్యక్తులను తటస్థం చేయడానికి ఏడేళ్ల నుంచి బిజెపి ప్రయత్నిస్తూనే ఉన్నది. రాష్ట్రపతి పదవీకాలం ముగిసిన తరువాత, ప్రణబ్ ముఖర్జీని ప్రభావితం చేయడానికి కొంత ప్రయత్నం జరిగింది. అటువంటి నాయకులకు సమకూరిన ఒకరకమయిన ప్రతిష్ఠ నుంచి ఆమోదం లభించినా చాలు. ఆర్‌ఎస్ఎస్ వేదిక మీద, ఆయన తన సొంత భావాలు కొన్ని చెప్పుకున్నా, ఆతిథ్యమిచ్చినవారిని మెప్పించే మాటలు కూడా మాట్లాడవలసి వచ్చింది కదా! ప్రణబ్‌తో పోలిక కాదు కానీ, గులాం నబీ ఆజాద్‌ను ఈ మధ్య గౌరవించడం పెరిగింది. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం కోసం ప్రయత్నించిన బృందంలో ఉండడమే కాక, ఆయన కశ్మీర్‌కు చెంది ఉండడం కూడా అందుకు కారణం. జమ్మూకశ్మీర్ విషయంలో భారతీయ జనతాపార్టీకి ఏవో ఆలోచనలున్నాయి కానీ, అవి అనుకున్న తీరులో ముందుకు వెళ్లకపోతే, ఒక మృదువాద నాయకుడు అవసరమవుతాడు. రెండేళ్లుగా కశ్మీర్ విషయంలో జరుగుతున్న నిర్ణయాలను కానీ, అక్కడి పరిణామాలను కానీ ఆజాద్ పెద్దగా విమర్శించినవాడు కాదు. కాంగ్రెస్‌లో ఉండడం మాత్రమే అందుకు కారణం కాదు. షేక్ అబ్దుల్లా, ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, ముఫ్తీల తరువాత అక్కడి ఎన్నికల రాజకీయాలలో కొత్త ముఖం కావాలి. ఫిరాయింపులను సూత్రరీత్యా వ్యతిరేకించే పార్టీలలో బిజెపి కూడా ఒకప్పుడు ఉండేది. చాలా అరుదుగా మాత్రమే ఇతర పార్టీల నుంచి వలసలు అనుమతించేవారు. వాజపేయి-, అద్వానీ హయాం ముగిసిన తరువాత, ఆ విషయంలో పట్టువిడుపులు మొదలై, విడుపులు మాత్రమే కొనసాగుతున్నాయి. కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బెంగాల్ వంటి రాష్ట్రాలలో రాజకీయ క్రీడలలో ఉచ్చనీచాలు లేకుండా ఫిరాయింపులను ప్రోత్సహించారు. అన్ని చోట్లా 'డబల్ ఇంజన్' మోటర్లు నడపాలని ఆ పార్టీ ఉత్సాహపడడంలో తప్పేమీ లేదు. రాజకీయాలలో ఉండి, ఇంత ప్రయాసపడేది అధికారం కోసమే, అధికారంలోకి వచ్చాక కావలసింది పరమాధికారమే కదా? పైగా సైద్ధాంతిక ఆవేశాలు బలంగా ఉన్న పక్షాలు, తమ వ్యక్తిగత విజయాల కంటె, తాము కోరుకున్న భావవాతావరణం అంతటా వ్యాపించాలని కోరుకుంటారు. తిరుగులేని అధికారానికి ఆ వాతావరణవే పునాది. కాంగ్రెస్‌పై యుద్ధంలో వర్తమానంలో పైచేయి అయ్యాక, దేశస్మృతిలో ఇంకా సజీవంగా ఉన్న గతకాలపు కాంగ్రెస్‌పై కూడా యుద్ధం తప్పడం లేదు. కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ ఒక్కటనే కాదు, నెహ్రూ, ఇందిర, రాజీవ్, పీవీ హయాంలలోని కాంగ్రెస్ మాత్రమే కాదు, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ కాలం నుంచి, ఇంకా వీలయితే అంతకు పూర్వం నుంచి ఓడించవలసిన వారిని ఓడించి, తన ప్రతినిధులను చరిత్రలో స్థాపించడం ఇప్పుడు అవసరమయింది. అందుకోసమే, కాలయంత్రంలోకి వెనుకకు ప్రయాణించి, కొందరు గతవ్యక్తుల ప్రతిష్ఠను కూల్చివేసి, మరికొందరిని తమ వైపు ఫిరాయించుకునే విపరీత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. అధికారంలోకి రాగానే సర్దార్ పటేల్‌ని, ఆ తరువాత రెండేళ్లకు అంబేద్కర్‌ని, మధ్యలో గాంధీజీని బిజెపి తమ శిబిరంలోకి రప్పించుకునే ప్రయత్నం చేసింది. జాతీయోద్యమ కాలం నుంచి తాను వ్యతిరేకించవలసింది గాంధీ, నెహ్రూ సంబంధిత రాజకీయాలను కాబట్టి, వారికి ఎడంగా ఉన్న వారిని, లేదా కాంగ్రెస్ చరిత్రరచనలో తగిన ప్రాధాన్యం లభించని వారిని తన వైపునకు తిప్పుకోవాలి. తద్వారా తాను స్థాపించాలనుకుంటున్న నూతన చారిత్రక కథనానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది. ఆయా వ్యక్తులు నిజంగానే బిజెపికి గానీ, దాని సైద్ధాంతిక ధోరణికి గానీ ప్రతినిధులయితే, ఇప్పుడు ప్రత్యేకంగా పనిగట్టుకుని వారిని ఆదరించనక్కరలేదు. ఇప్పుడింత ప్రయత్నం చేస్తున్నారంటేనే అర్థం, అత్యవసరంగా తమకంటూ మహా నాయకుల పరంపర ఒకటి కావాలి. వారికి తమ భావాలతో ఏకీభావం లేకపోయినా పరవాలేదు. తాను నాస్తికుడినని, సోషలిస్టు భావాలతో ప్రేరితుడనని స్వయంగా చెప్పుకున్నప్పటికీ, భగత్ సింగ్‌ను ఎప్పటినుంచో తమవాడిగా చెప్పుకుంటూనే ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించిన సర్దార్ పటేల్ గానీ, మనువాదాన్ని, కులవ్యవస్థను వ్యతిరేకించిన బాబాసాహెబ్ గానీ, మతసామరస్యాన్ని కోరి అందుకే ప్రాణాలిచ్చిన గాంధీజీ కానీ బిజెపి పాఠ్యప్రణాళికలో ఇమిడే వారు కాదు. అందుకే, తమ తీవ్రజాతీయవాద అజెండాకు అనువుగా ఉండేవో, లేదా పెద్దగా ఘర్షణలేనివో కొన్ని పార్శ్వాలను తీసుకుని ఆ నాయకులను వాటికి ప్రతినిధులుగా గుర్తించడం చేశారు. సంస్థానాల విలీనం కోసం పటేల్‌ను, ఇస్లామ్‌లోకో క్రైస్తవంలోకో కాక, భారతీయ మతమైన బౌద్ధంలోకి మతమార్పిడిని ప్రోత్సహించినందుకు అంబేద్కర్‌ను కీర్తించడం కుదిరింది. గాంధీతో ఏకీభావానికి స్వచ్ఛభారత్ కార్యక్రమం ఒక్కటి పనికివచ్చింది. ఇప్పుడు స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ, నెహ్రూ వర్గం కాక, మరో పోరాటం నడిపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను వేదిక మీదకు తెచ్చారు. ఎవరో వేదిక మీదకు తేవడానికి, బోస్ తెరమరుగై లేరు. నేతాజీకి జనంలో ప్రత్యేకమైన ఆదరణ ఉన్నది. ఆయన ఎంచుకున్న మార్గానికి సంబంధించిన ప్రత్యేకమైన ఇబ్బందుల వల్ల అధికారికంగా ఆయనకు పూర్తి గుర్తింపు లభించి ఉండకపోవచ్చును కానీ, భారతీయ సమాజం ఆయన ధైర్య సాహసాలను, త్యాగాన్నీ ప్రత్యేకంగా స్మరించుకుంటూనే ఉన్నది. నేతాజీ ఆనాడు ఎంచుకుని ఉన్న మార్గం సరి అయినదని ప్రస్తుత కేంద్రప్రభుత్వం భావిస్తున్నదా? లేక, వ్యక్తిత్వాన్ని, త్యాగాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నదా? ఇంతకాలం ఆధునిక జాతీయోద్యమ చరిత్రను నెహ్రూకోవలోనే రాశారని ఫిర్యాదు చేసే ముందు, ఆజాద్ హింద్ ఉద్యమాన్ని, ఐఎన్‌ఏ ఏర్పాటును, పోరాటాన్ని నేటి కేంద్రప్రభుత్వం ఆమోదిస్తున్నదో లేదో అధికారికంగా చెబుతారా? భారతప్రభుత్వం నేతాజీపై ఒక చారిత్రక అంచనాను ఇవ్వాలన్న ప్రశ్న పెద్దది. మతతత్వం మీద, స్వాతంత్ర్యానంతరం దేశ ఆర్థిక వ్యవస్థ ఎట్లా ఉండాలన్న అంశం మీద నేతాజీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారా? హిందూ మతతత్వానికి, ముస్లిమ్ మతతత్వానికి ఏ తేడా లేదని, కులమతభేదాలకు ఆస్కారం లేని అభివృద్ధి కావాలని చెప్పిన బోస్ ఆదర్శాలను సెంట్రల్ విస్టా ఎదురుగా ప్రతిధ్వనింపజేస్తారా? దేశభక్తులలో విశిష్టుడని బోస్‌ను గాంధీ కీర్తించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటె ప్రమాదకరమైన జపాన్, జర్మనీ సాయం తీసుకుని స్వాతంత్ర్యం సాధిస్తానని అంత తెలివితక్కువగా ఎట్లా భ్రమించాడు-, అని కూడా గాంధీయే బాధపడ్డారు. కాంగ్రెస్ రాజకీయాలలో బోస్‌కు, నెహ్రూకు కొంత స్పర్థ ఉండినది కానీ, ఇద్దరి ఆర్థిక, సామాజిక అభిప్రాయాలూ దాదాపుగా ఒకే కోవలోనివి. భారత జాతీయోద్యమ చరిత్ర నుంచి బోస్‌ను వేరుచేసి, సాధించగలిగేది ఏముంది? కాంగ్రెస్ నాయకత్వంలోని జాతీయోద్యమం వల్ల కాక, బోస్ నాయకత్వం వహించిన ఐఎన్ఏ పోరాటం వల్లనే బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ఇచ్చినట్టు ఒక ప్రచారం మొదలుపెట్టారు. 1945లో బోస్ మరణం, జపాన్ పరాజయంతోనే ముగిసిన ఆజాద్ హింద్ ఫౌజ్‌ను చూసి భయపడి 1947లో స్వాతంత్ర్యం ఎందుకు ఇస్తారు? 1947లో అధికారమార్పిడి జరగడానికి అనేక అంతర్జాతీయ కారణాలతో పాటు, భారత జాతీయోద్యమం ఉన్నత దశకు చేరుకోవడం కూడా ఒక కారణం. గాంధీ, నెహ్రూ, బోస్.. వీరంతా ఏ మినహాయింపు లేకుండా ఆమోదం పొందవలసినవారేమీ కాదు. వారు ప్రజాజీవితంలో ఉండి, తాము గుర్తించిన ఆదర్శాలు, విశ్వాసాల ప్రకారం పనిచేసినవారు. సావర్కర్‌లు, గోల్వాల్కర్‌లు కూడా అంతే. కాకపోతే, ఎవరు ఏమిటో వారిని వారిగానే గుర్తించాలి. జాతీయోద్యమంలోని ప్రధానమైన శ్రేణిని విమర్శించిన విప్లవకారులు ఉన్నారు. జాతీయోద్యమనాయకత్వం తరచు కనబరచిన పరిమితులను, లొంగుబాటు ధోరణిని సమకాలంలోనే ఎందరో విమర్శించారు. కానీ మొత్తంగా భారత జాతీయోద్యమం కొన్ని ప్రజాస్వామిక, లౌకిక, సమానతా విలువలను సమకూర్చుకున్నది. అంబేద్కర్, గాంధీ తదితరులందరూ ఈ విలువల సంపుటికి దోహదం చేసినవారే. ఆ విలువలకు ప్రమాదం ఏర్పడిన సందర్భం ఇది. వర్తమానంలోనే కాదు, చరిత్రలోనూ చెడుతో తలపడవలసిన సమయం. ఒకప్పుడు చరిత్రకు సంబంధించిన అంశాలలో ప్రజలను తప్పుదోవ పట్టించాలంటే, చాలా కష్టమయ్యేది. ఇప్పుడు వాట్సాప్ యూనివర్సిటీ విస్తరించిన తరువాత, చారిత్రక అబద్ధాలను అత్యంత సులువుగా ప్రచారం చేయడం సాధ్యపడుతోంది. సత్యానంతర కాలంలో నమ్మకాలే సత్యాలు కాబట్టి, తమ విశ్వాసాలకు అనుగుణంగా ఉన్నవి, తమను ప్రేరేపించగలిగినవి మాత్రమే వాస్తవాలని జనాన్ని నమ్మించడం కుదురుతుంది. హరప్పా మొహంజొదారో సంస్కృతి ఆర్యులదేనని, బయటి నుంచి ఎవరూ రాలేదని ఖరగ్‌పూర్ ఐఐటి అధికారిక క్యాలెండర్ చెబుతోంది. జాతీయోద్యమకాలం నుంచి కాదు, సింధు నాగరికత కాలం నుంచి చరిత్రను దారిమళ్లిస్తున్నారు. చరిత్ర చదువుకోవాలి లేకపోతే, అబద్ధాల వెల్లువను తట్టుకోలేము. చరిత్రను పునర్ దర్శించడం అంటే, మరింతగా మానవ చర్యలలోని క్రమాన్ని, ఘర్షణలని, విజయాలను అర్థం చేసుకోవడం, మన పూర్వీకులను మనం గుర్తించడం.

## బాలలం - దేశభక్తులం



ముద్దు లొలికే బాలలం
తెల్లని మనసుల మల్లెలం
మూడు రంగుల జెండను
సగర్వంగా ఎగరేస్తాం

కాషాయం కరిపిస్తాం
తెలుపు రంగునటిస్తాం
ఆకుపచ్చ అతికిస్తాం
భారత జెండా చేసేస్తాం

జనగణమన పాడుతాం
వందేమాతరమంటాం
స్వతంత్ర పోరాట వీరులు
జనులకు తెలుసేలా కీర్తిస్తాం

వీధుల వెంట తిరిగేస్తాం
దారుల వెంట జై కొడతాం
దేశభక్తిని పెంచేస్తాం


బాలలం దేశ భక్తులం

## నలుసులే

బాయెనెట్లకూ భయపడవు
బుల్లెట్లకూ బెదిరి పోవు
బంధించినా దొరికి పోవు
ఒళ్ళంతా కుళ్ళ పొడుస్తాయి
ఆదమరిస్తే రక్తం జుర్రుతాయి
చీకటి రాజ్యం రౌడీయిజంతో

బకాసుర చంపిన 'భీము'లున్నారు
నరకాసుర వధ 'సత్య'లున్నారు
చీకటి రౌడీలను చంపిన వీరులే లేరు
బంధించే పోలీసులూ లేరు
దండించే చట్టాలూ లేవు

దేవుళ్ళూ పోలీసులూ ఉలకరు
చట్టాలూ చుట్టాలైనట్టున్నాయి
దోమాసురులకు దడిసే ఏమో !?



ఎంతో ఎదిగిన సైన్సూ తెలిసి
నలుసంత దోమకు లోకువై
ఆలౌట్లు బ్యాట్లు టార్టాయిస్లకు
వేలకు వేలు తగలేసి కూడా
బానిసై బతుకుతున్నాడు
అన్నీ తెలుసనుకునే మనిషి!

## విద్యుత్ చార్జీల పై సూచనలు చేసిన రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ




గుంటూరు. ప్రజాపాలన :ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహిచే బహిరంగంగా ప్రజాభిప్రాయ సేకరణ లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ చివరి రోజు స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో వీడియోలో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తమ యన్. జి. ఓ తరుపున సూచనలు చేశారు. విద్యుత్ వాడకం దారులపై ఆదనపు ఆర్థిక భారం లేకుండా చూడాలి అని పరిశ్రమలు, యమ్. యస్. యమ్. ఈ యూనిట్లకు రాయితీ కూడిన రేటు ఇవ్వాల్సిన అవసరం ఉందని దీనిద్వారానే గ్రామీణాభివృద్ధి చెందుతుంది అని సూచన చేశారు. డిస్కమ్స్ నష్టాల్లోకి పోకుండా ఉండాలి అంటే మీటరు ద్వారా నే విద్యుత్ వాడకం ఉండాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా లైన్లాస్ కి సంబంధించిన0తవరకు ఎక్కువగా లేకుండా చూసే ప్రక్రియ చెపట్టాలి అని, విద్యుత్ వాడకం దారుల్లో ఇంధన పొదుపుపై యన్. జి. ఓ సంస్థలను భాగస్వామ్యం చేసి డిస్కమ్స్ వారీగా నిరంతరం అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి అని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆర్జి ని స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. శ్రీనివాసరావు కి అందజేసాము అని తెలిపారు.

## నరసరావుపేట జిల్లా గా ప్రకటించిన సీఎం జగన్ కు కృతజ్ఞతలు

**ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





నరసరావుపేట. ప్రజా పాలన :నరసరావుపేట పట్టణాన్ని జిల్లా గా ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టణ పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించారు.గురువారం ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో నరసరావుపేట ఎంతో అభివృద్ధి చెందింది అన్నారు,విద్యా,వైద్య, పారిశ్రామిక రంగాలలో సైతం తమ పట్టణం ముందంజలో ఉంది అని అన్నారు. నరసరావుపేట ని జిల్లా కేంద్రం గా ప్రకటించిన శుభ సందర్భంగా రానున్న శనివారం (29-1-22) నాడు కోటప్పకొండ కు పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు,ముందుగా వైఎస్,జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు భారీ గా పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాకు అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం

**జాతీయ అధ్యక్షులు తెన్నేటికిషోర్ మాదిగ**



అమలాపురం టౌన్ : ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన జిల్లాల ప్రక్రియ జరుగుతున్నటువంటి ఈ నేపథ్యంలో ప్రతి పాదన లో ఉన్నటువంటి కోనసీమ జిల్లాకు అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయాలి, అదేవిధంగా నరసరావుపేట జిల్లాకు గుర్రం జాషువా నరసరావుపేట జిల్లాగా నామకరణం చేయాలి అనంతపురం జిల్లాకు బాబు జగజీవన్ రావు అనంతపురం జిల్లా నామకరణాలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘర్షణ సమితి ఎమ్.ఆర్.పి.ఎస్.ఎస్ జాతీయ అధ్యక్షులు తెన్నేటికిషోర్ మాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభ్యంతరాలు కలెక్టర్ కు తెలపాలన విజ్ఞప్తి దృష్టిలో ఉంచుకొని కోనసీమ ప్రజలు గుంటూరు జిల్లా ప్రజలు అనంతపురం జిల్లా ప్రజలు తమ జిల్లాల కలెక్టరేట్ లో ఈ విధంగా విజ్ఞప్తి ఇవ్వాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకులను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల అభిప్రాయం కోసం తప్పనిసరిగా కలెక్టరేట్ లో ప్రత్యేకమైనటువంటి సెల్ ఏర్పాటు చేసి ప్రజల యొక్క విజ్ఞప్తిని వినాలని అని కోరారు.

## ఈ నెల 29 న కోటప్పకొండ పాదయాత్ర కు తరలి రండి



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తూ.... త్రికోటేశ్వర స్వామికి కృతజ్ఞతగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యావాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 29న కోటప్పకొండకు పాదయాత్ర చేయుటకు సంకల్పించారు. కావున సామాన్య ప్రజలు, రైతులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బాపట్ల జిల్లాగా సాధించిన సందర్భంగా కోన రఘుపతి దంపతులను గజమాలతో సత్కరించిన వైసీపీ నేతలు



బాపట్ల ప్రజాపాలన :బాపట్ల ను జిల్లాగా సాధించిన శుభసందర్భంలో బాపట్ల జిల్లా సాధకుడు భావపురి ముద్దుబిడ్డ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి వైయస్సార్సీపీ నాయకులు పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్, గజమాల లతో చల్లా రామయ్య దుశ్శాలువాలతో పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేఖరులతో మాట్లాడుతూ బాపట్ల జిల్లాను సాధించి బాపట్ల ప్రజలకు గొప్పకానుక ను అందించినందుకు డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.అలాగే బాపట్ల జిల్లా ను ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నాయకత్వంలో బాపట్ల జిల్లా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని చల్లా రామయ్య సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాష్, శేఖర్ బాబు,కాగిత రవి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ 2022 ఆవిష్కరణ



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి : అర్బన్ పోలీసు జిల్లా గురువారం నాడు స్థానిక రాజమహేంద్రవరం అర్బన్ పోలీసు జిల్లా కార్యాలయం,కాన్ఫరెన్స్ హాలు నందు అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి ఐపీఎస్ చేతుల మీదగా రాజమహేంద్రవరం అర్బన్ పోలీసు జిల్లా, పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ 2022 ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ (లా%డ%ఓ) శ్రీమతి కె.లతా మాధురి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ,శ్రీ డి.శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీ వి.సత్తిరాజు, ఆర్ ఎల్ సంజీవ్ కుమార్,ఏవో శ్రీ చంద్రశేఖర్ రావు మరియు పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్. అర్. రఘురాం,ఉపాధ్యక్షులు శ్రీమతి బి.నాగమణి, జాయింట్ సెక్రటరీ ఎస్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. దేవసింగ్ నాయక్, కార్యవర్గ సభ్యులు ఎ. మోహన్ , కె.వెంకటేశ్వర రావు,కొ-ఆప్టెడ్ సభ్యులు కె.మహాలక్ష్మి, సభ్యులు ఆర్. మాదవ్, కె.వి. వసంతరావు, పి. సత్యరావు, ఎ.బాపనమ్మ. టి. డేవిడ్ రాజ్ కుమార్, జి.ప్రసాద్, టి. ఏడుకొండలు సిబ్బంది హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ డైరీని చాలా చక్కగా ప్రచురించడం కోసం కృషి చేసిన జిల్లా అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరిచారు. సిబ్బంది అందరికీ ఈ డైరీ చాలా బాగా ఉపయోగపడుతుంది, ఇందులో చాలా సమాచారం ఉందని, ఉదాహరణకు ఆరోగ్య భద్రత కు సంబంధించిన ఫోన్ నెంబర్స్, సీట్లలో గుమస్తాలు చేసే పనుల యొక్క వివరాలు, ఇంకా చాలా రకాల సమాచారం అందుబాటులో ఉంది.ఈ డైరీ ఒక మ్యాన్యువల్ హ్యాండ్ బుక్ లా ఉండి సిబ్బంది అందరికీ బాగా ఉపయోగపడుతుంది. అలాగే కొత్తగా విడుదలైన ఆంధ్రప్రదేశ్ గెజిట్ ప్రకారం అర్బన్ జిల్లా యొక్క పరిధి మరింత పెరగనుంది, వీటికి సంబంధించి సిబ్బంది యొక్క సమస్యలు, సలహాలు అభిప్రాయాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకొని చీఫ్ ఆఫీస్ వారి ఆదేశాల ప్రకారం పని చేయడం జరుగుతుందని అన్నారు. అర్బన్ జిల్లా సిబ్బంది ఆకాంక్షల మేరకు, ఒక యూనిట్ హాస్పిటల్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని అలాగే కన్వెన్షన్ హాల్ పనులను త్వరలోనే పూర్తి చేసి రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు ప్రారంభిస్తామని తెలియపరిచారు. సిబ్బందికి పోలీసు వెల్ఫేర్ నుండి ఏమైనా సహాయ సహకారాలు అవసరమైతే తమ వైపు నుండి ఖచ్చితంగా సహాయ పడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రూరల్ కోఆర్డినేటర్ చందన్ నాగేశ్వర్ చేతుల మీదగా సచివాలయ సిబ్బందికి దుస్తులు అందజేత



రాజమండ్రి రూరల్ ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ కె.రత్నకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్ర్యమంలో రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సచివాలయ సిబ్బందికి యూనిఫాం దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలన ప్రజల చెంతకు చేరాలని సంకల్పంతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ కు రూపకల్పన చేశారని, దీనిలో భాగంగానే గ్రామ సచివాలయ సిబ్బందికి యూనిఫాం అందజేశామన్నారు. ఉద్యోగులు కూడా ప్రజలకు మంచి సేవలు అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను సచివాలయ సిబ్బంది గ్రామ వలెంటర్లతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం కడియం మండల గ్రామ సచివాలయ సిబ్బందికి యూనిఫాం దుస్తులు అందించారు.అనంతరం గ్రామాల్లో ప్రజలందరూ స్వచ్ఛమైన వాతావరణంలో జీవనం సాగించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమం ద్వారా గ్రామాలకు దోమల నివారణ కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున ఫాగింగ్ మెషీన్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తోందని. పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా భారీ ప్రణాళికతో ముందుకు వెళ్తోందని చందన నాగేశ్వర్ తెలియజేశారు. ఆ గ్రామ పంచాయతీ సిబ్బంది కి ఫాగ్గింగ్ యంత్రములు అందజేశారు. కడియం మండలంలో ఐదు గ్రామాలకు 5 ఫాగ్గింగ్ యంత్రములు సాంక్షన్ అయినట్టు ఎంపిడిఓ రత్నకుమారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి,కడియం సొసైటీ ఛైర్మన్ గిరజాల బాబు,శాప్ డైరెక్టర్ భిమిరెడ్డి నాగేంద్ర, కడియం మండల అధ్యక్షులు జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్, కడియం సిఐ రాంబాబు మరియు వివిధ గ్రామల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల అమలుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి: ఎం. ఏసు , ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు ఎం యేసు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం నాడు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యదర్శి ఎల్. వి .కుటుంబరావు అధ్యక్షతన నూతలపాటి ఫణి రెండవ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కు భద్రత కరువైందని అసంఘటిత రంగ కార్మికులు మరింత దీనస్థితిలో జీవిస్తున్నారని వీరి పట్ల పాలక ప్రభుత్వాలు ఇటువంటి భద్రత ప్రమాణాలు పెంచకుండా మరింత దిగజారే విధంగా సంస్కరణలు ఉంటున్నాయని కార్పొరేట్ పెట్టుబడిదారుల సంక్షేమమే లక్ష్యంగా పాలకుల సంస్కరణలు ఉన్నాయని విమర్శించారు.ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ మోహన్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎం .రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పాండమిక్ సిచువేషన్ లో కార్పొరేట్ పెట్టుబడి ఆదాయం తగ్గకపోగా పెరిగిందని అన్నారు. పేద మధ్యతరగతి వర్గాలు ఆర్థిక స్థితి పాతాళంలోకి నెట్టివేయబడింది అని ఈ కాలంలో కూడా నిత్యావసర ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి పేదవాడి నడ్డి విరిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు. రాష్ట్ర నాయకులు కృష్ణ, రమేష్, అరుణ్, భాస్కర్, శ్రీను, కనకరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి

**అఖిలభారత చిరంజీవి యువత కారంపూడి మండల అధ్యక్షుడు ఎస్ ఎం కె నాయుడు**



కారంపూడి...జనవరి27...ప్రజాపాలన.. ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా ఇరవై ఆరు జిల్లాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన సంబంధించి కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ వేగంగా సాగుతూ మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది 1974 ఆంధ్రప్రదేశ్ డిస్టిక్ పర్మిషన్ చట్టం ప్రకారం కొత్త జిల్లాలు కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు కానున్నాయి 26 జిల్లాలో కృష్ణా జిల్లాలో రెండు జిల్లాల ప్రతిపాదన చేశారు కాబట్టి మరో జిల్లా పేరు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని ఎస్ ఎమ్ కే నాయుడు అన్నారు అలా చేసినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కొంతయినా మాకు మేలు చేసినట్టు జరుగుతుందని మేము కోరుకుంటున్నాం అని అఖిల భారతీ చిరంజీవి మండల యువత అధ్యక్షులు ఎస్ ఎం కె నాయుడు డిమాండ్ చేశారు.

## దత్త సాయి పీఠం లో పేదలకు అన్నదాన కార్యక్రమం: ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి



చిలకలూరిపేట:(ప్రజా పాలన)పట్టణ ములోని సుబ్బయ్యతోట లో గల శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో పుష్య మాసం ఆఖరి గురువారం సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 100 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది.ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అకలిగా ఉన్నవారికి అన్నం పెడితే అది పరబ్రహ్మానికి చెందుతూ దని, అన్నీదానాల లో అన్నదానం గొప్పదని,అన్నదాన కార్యక్రమాన్ని కి సహకరించడం వలన యజ్ఞ యగాది క్రతువులను చేసిన ఫలితం వస్తుంది అని తెలిపారు. అన్నదాన,పూజ కార్య క్రమాలు కు సహకరించిన దాతలు విల్లుట్ల నరసింహమూర్తి,కామేశ్వరి,పులిగుజ్జు చంద్ర, రాశేశ్వరిల సహకారంతో జరిగిందని,ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి తెలిపారు.పేదలకు,ఆకలి గొన్నవారికి మాత్రమే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరు దత్తసాయి సన్నిధి లో జరిగే అన్నదదాన కార్యక్రమం నకు సహకరించాలని,గురువారమే కాకుండా దాతలు కోరిన రోజు కూడా అన్నదానం జరుపబడుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సంఘ సేవకులు మానేపల్లి సుధాకర్ మహిళ భక్తులు పాల్గొన్నారు.

## సుబాబుల్ లోడుతో ఉన్న ట్రాక్టర్ ను కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు



చిలకలూరిపేట: (ప్రజా పాలన)చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రకాశం జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జె.పంగులూరు మండలం రేణంగివరం వద్ద సుబాబుల్ లోడు ట్రాక్టర్ ను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలకలూరిపేట పట్టణం లోని పండరీపురం వాటర్ ట్యాంకులు ఎదురు సోదా వెంకట్రావు, కళావతి దంపతులు కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ప్రసన్న, భాస్కర్ లు ఉన్నారు. పెద్ద కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. చిన్న కుమారుడు భాస్కర్ ను అమెరికా పంపించేందుకు చెన్నై ఎయిర్పోర్ట్ కు కారులో బుధవారం రాత్రి వెళ్లారు. ఫ్లైట్ ఎక్కించి వెంకట్రావు, కళావతి, ప్రసన్నలు తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం జరిగింది. వీరిలో వెంకటరావు, ప్రసన్న లు మృతి చెందగా కళావతి, డ్రైవర్ తీవ్రంగా గాయపడటంతో ఆస్పత్రికి తరలించారు. పొద్దు పొద్దున్నే ఈ విషాద వార్త అందడంతో చిలకలూరిపేట పట్టణంలోని సాంబశివ నగర్ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పి.ఆర్. సి సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళన



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట కోర్ట్ కాంపౌండ్ లో పి.ఆర్. సి సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పి.ఆర్. సి జి.ఓ.లను వెంటనే రద్దుచేయాలని,పాత హెచ్.ఆర్. ఏ స్లాబ్ లను కొనసాగించాలని,సి.పి.యస్ వెంటనే రద్దు చేయాలని,అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పాత పద్ధతి లోనే కొనసాగించాలని నల్ల బ్యాడ్జీ లతో ఆందోళన లు చేసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్. సి సాధన సమితి సభ్యులు తుబాటి శ్రీనివాసరావు, షేక్ కరీం బాబా,పి.రామ్ గోపాల్, పి.కిషోర్,సి హెచ్ శ్రీనివాస్, పి.హనుమంతరావు, జి.సాయి మహేష్, షేక్ బాజిబాబా, యస్ ఈశ్వర్ రావు,ఏ ఓ.పద్మశ్రీ గారు ఇంకా న్యాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు



పొన్నూరు జనవరి27 (ప్రజాపాలన ప్రతినిధి) :చేబ్రోలు గ్రామం శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్న శిబిరం పై పోలీసులు దాడులు చేసి 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6500 రూపాయల నగదు, 10 మోటార్ బైక్స్, 12 మొబైల్ స్వాధీనం. చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామం శివారు లోని ఒక కారం మిల్లు వద్ద కోడిపందాలు శిబిరంపై చేబ్రోలు ఎస్ఐ. కోటేశ్వర రావు తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6500 రూపాయల నగదు 10 %ఎఱనివం% 12 సెల్ఫోన్లు, 2 కోళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కోటేశ్వరావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాజమహేంద్రవరంను బ్లాక్‌స్పాట్స్ లేని నగరంగా మార్చాలి: ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి ఐపీఎస్



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిధి: నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్. హెచ్. ఎ. ఐ.) ప్రాజెక్ట్ డైరెక్టర్, రాజమహేంద్రవరం శ్రీ డి. సురేంద్ర నాథ్ వారి బృందంతో కలిసి అర్బన్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి ఐపీఎస్, వారితో సమావేశమై అర్బన్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, యాక్సిడెంట్ ఫ్రీ సిటీ కోసం, ప్రాణాంతక జంక్షన్లు, బ్లాక్‌స్పాట్ వద్ద తగిన సేఫ్టీ చర్యలు గురించి చర్చించి వాటిపై బృహత్తర కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ఈ సమావేశంలో ప్రాణాంతక జంక్షన్లు, బ్లాక్‌స్పాట్ లను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రమాదాలు, ప్రాణనష్టాలు జరుగకుండా నివారించేందుకు ప్రత్యేక లైటింగ్, హెచ్చరిక బోర్డులు మరియు తగిన సేఫ్టీ చర్యలు తీసుకోనున్నారు. ఇలాంటి లోపాల్ని సరిదిద్దడం ద్వారా ప్రమాదాల్ని తగ్గించవచ్చునని, బ్లాక్‌స్పాట్స్ లేని నగరంగా మార్చవచ్చునని భావించిన అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తూనే చర్యలు తీసుకోవాలని ఈ సమావేశం నందు అర్బన్ ఎస్.పి.గారు వారితో చర్చించారు.

## శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం ఆదాయం 21 లక్షలు



పొన్నూరు జనవరి28 (ప్రజా పాలన ప్రతినిధి) : రాష్ట్రవ్యాప్తం గా పేరుగాంచిన శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు ఆలయ ఈవో శ్రీనివాస్ పాల్గొని హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ లెక్కింపు లో ఇరవై ఒక్క లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో దేవాదాయ శాఖ ముందు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన వివిధ సేవా కార్యక్రమాలను ఆలయ అధికారులు కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్. నాగ సూర్య ప్రతాప్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## పొన్నూరు మున్సిపాలిటీ లో డస్ట్ బిన్ లు పంపిణీ



పొన్నూరు జనవరి27 (ప్రజా పాలన ప్రతినిధి) జగనన్న స్వచ్ఛ సంకల్పం లో భాగంగా పొన్నూరు మున్సిపాలిటీ లో 31 వార్డులో మూడు డస్ట్ బిన్ లు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డాక్టర్.ఎన్. రాధా ప్రారంభించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ,కార్యాలయ సిబ్బంది గురువారం డస్ట్ బిన్ లు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న స్వచ్ఛ సంకల్ప యాత్రలో ప్రతి ఒక్కరు అమలు చేయాలని కమిషనర్ రాధ అన్నారు. ఈ కార్యక్రమంలొ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషన్ పనిఎంతోగౌరవప్రదమైన వృత్తి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 27 ప్రజాపాలనప్రతినిధి: పట్ట ణంలోని ఆర్టీసీ డిపో రోడ్ నందు ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన యూని యన్ బిల్డింగ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిధిగాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ డే నాడు ఈ కార్యక్రమన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రపంచా నికి వెలుగును ఇచ్చిన మహనీయుడుథామస్ అల్వా ఎడిసన్ అని ప్రపంచంలో ఎలక్ట్రిషన్ లేకుండ ఎవ్వ రు కూడా ఏ పని చెయ్యలేరని ఎలక్ట్రిషన్ పని అనేది ఎంతో గౌరవప్రదమైన వృత్తి అలాంటి ఎలక్ట్రిషన్ కు సమాజంలో మంచి పేరు ఉందని ఎలక్ట్రిషన్స్ అంద రూ కూడా పూర్తి భద్రతో జగర్తలు వహించి మీ కుటుం బనికి రక్షణగా ఉండాలని తెలుయజేసి అలాగే జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నివేళలా మీకు సహాయస హకారాలు అందిస్తుంది అని అలాగే రాబోయే రోజు ల్లో జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడి పేందుకు అందరి సహాయసహకారాలు ఉండాలని ప ట్టణం అభివృద్ధి చెందితే కార్మికులకు చేతినిండా పను లు ఉంటాయని ఎవరు కూడా ధైర్యాన్ని కోల్పోవద్దని ఎలక్ట్రిషన్ వర్కర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ కలసి నడిచి పనిలో నైపుణ్యం సాధించాలని కోరుతూ మీకు ఏ అవసరం వచ్చినా ఏ సమయంలో అయిన్న సం ప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చెర్మెన్ తుమ్మల ప్రభాకర్, ఫిరోజ్ ఖాన్,పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్,కౌన్సిలర్ కాశికిషోర్,వట్టెంమనోహర్,పుసాల పుల్లారావు,అంగడాల పూర్ణచంద్రరావు,ఆకుల నానిబాజి,మనేపల్లి బ్రహ్మం,ఆవాల భవాని,గుంజ లక్ష్మణ్, ఎలక్ట్రిషన్ స్టేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు ఇనపనుర్తియోహాన్, ప్రధాన కార్యదర్శికోనేరు సత్యనారాయణ,ఉపాధ్యక్షులు దామర్ల చలపతిరావు,కోశాధికారి మత్స ప్రసాద్, కార్యదర్శులు, గౌరవ సలహాదారులు, ఎలక్ట్రిషన్ యూనియన్ వర్కర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు పూర్తి



చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమంను గురువారం ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ బాపట్ల డివిజన్ ఎస్.కుమార్ బాబు ఆధ్వర్యంలో లెక్క పెట్టడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో కల ఐదు హుండీలను భక్తుల సమక్షంలో లెక్కించగా 82 రెండు రోజుల కాలమునకు రూ. 2,15,703 రూపాయలు ఆలయమునకు ఆదాయముగా లభించినదని చెప్పారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో మోదుగుల ప్రభాకర్ రెడ్డి, పెనుగొండ బాలకృష్ణమూర్తి, వక్కలగడ్డ ప్రసాదు, ఆవుల రాంబాబు, ఎందూరి సాయి గుప్త, విష్ణువఝల సాయి, బెండపూడి వెంకట భాస్కర్, వంకాయలపాటి వీరప్రతాప్, దేవస్థానం పూజారులు కుంచల నరసారెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవస్థానం సిబ్బంది కే శ్రీనివాసరావు, పి.విష్ణువర్ధన్, కె ప్రకాష్ లు పాల్గొన్నారు.

## రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు వితరణ...



రాజమహేంద్రవరం రూరల్ ప్రజా పాలన ప్రతినిధి : రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి వారి తాతయ్య కి.శే రామకృష్ణారెడ్డి మొదటి వర్ధంతి ఆయన జ్ఞాపకార్థం సందర్భంగా అవసరంలో వుండి ఏ సహాయం లేని వృద్ధ ఆశ్రమంలో 10 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువుల ఆయన పేరుమీద గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కావూరి వరలక్ష్మిని ధ్వారా రాజమండ్రి రూరల్ లో నామవరం నూతనంగా ప్రారంభించిన మాసా వృద్ధాశ్రమంలో వుంటున్న పేదలు, అనాథలు, వృద్ధులు మొదలగు వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూడా ఛైర్మన్ మేడపాటి షర్మిళ రెడ్డి మాట్లాడుతూ మా తాతయ్య రామకృష్ణారెడ్డి వర్ధంతి రోజున ఆయన సజీవంగా లేక పోవడం బాధాకరమని,వారు సేవా దృక్పథం కలిగిన వ్యక్తని, వారి ఆత్మ శాంతి కలగాలని ఈ సేవా కార్యక్రమాలు చేయడం మంచి తృప్తి నిస్తుందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మేడపాటి పద్మావతి, లాయర్ కావూరి సురేష్ కుమార్,మాసాస్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస రావు, కుడెల్లి రత్నకిషోర్, ఎస్సీ సంక్షేమ సంఘం ఆక్టింగ్ సెక్రటరీ రాజేశ్వరరావు, వైయస్సార్. సి.పి. తోడేటి రాహుల్ మరియు ఇతర సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి విజయవాడ జిల్లా తోనే సాధ్యం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి27: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో ఈ రోజు లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నందిగం వెంకటేశ్వరరావు(స్వామి) అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించి గన్నవరం నియోజకవర్గం లోని విజయవాడ రూరల్ మండలం తోపాటు బాపులపాడు, ఉంగుటూరు మండలాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కాకుండా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో కలపాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష కార్యాచరణ కమిటీ కన్వీనర్,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ జాతీయ రహదారి 16 కు అనుకుని గన్నవరం నియోజకవర్గం లోని విజయవాడ రూరల్ మండలం విజయవాడ పట్టణం లో అంతర్భాగంగా ఉందని గన్నవరం,ఉంగుటూరు, బాపూలపాడు మండలాలు కూడా అతి సమీపంలో విజయవాడ కు దగ్గరగా ఉన్నాయని ఈ పరిస్థితిలో గన్నవరం నియోజకవర్గానికి చాలా దూరం లో ఉన్న మచిలీపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసే కృష్ణాజిల్లాలో కలపడం సహేతుకం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించి కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఒక జిల్లాకు 8 అసెంబ్లీ నియోజకవర్గాలు మరొక జిల్లా కు 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చిన మాదిరిగా కృష్ణా జిల్లాలో కూడా ప్రజల సౌకర్యార్థం విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేసే ఎన్టీఆర్ జిల్లాలో గన్నవరం లోని నాలుగు మండలాలు చేర్చి విజయవాడ జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, మచిలీపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసే జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిమెంటు దిమ్మను ఢీకొన్న బైకు.. భార్యాభర్తల మృతి



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి27:బాపులపాడు మండలం బోమ్ములూరు జాతీయ రహదారి అంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఏలూరు వైపు వెళ్తుండుగా జీబ్రా లైన్ మార్కింగ్ ఉన్న సిమెంట్ దిమ్మను ద్విచక్రవాహనం ఢీకుని రహదారి పై పడిపోవటంతో తీవ్రగాయాలై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న హనుమాన్ జంక్షన్ పోలీసు ఎస్ ఐ ఉషారాణి , అర్ ఎస్ మొబైల్ ఎస్ ఐ సుందరరావు , స్టేషన్ సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదం లో మృతి చెందిన వారు విజయవాడ రాజరాజేశ్వరిపేట కి చెందిన బిందాన్ని కొండలరావు(64) , నాగేశ్వరి(62) దంపతులుగా గుర్తించారు. మృతుల బంధువులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేటి బాలలే రేపటి పౌరులు వార్డ్ మెంబర్ షేక్ శ్రీను



కంచికచర్ల జనవరి 27(ప్రజాపాలనప్రతినిధి) ప్రతి ఒ క్కరు విద్యని అభ్యసించి మంచి ప్రయోజకులు కా వాలని ఒకటో వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్. శ్రీ నివాసరావు పేర్కొన్నారు మండల పరిధిలోని కీసర గ్రామంలోని గల అంగనవాడి పిల్లలకు మంగళవారం పలక బలపం పంపిణీ కార్యక్రమం గావించారుఈ సం దర్భంగా శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలన్నారు మనకు ఎవరు ఇవ్వలేని ఆస్తి చదువు మాత్రమేనన్నారు ప్రభు త్వం చదువు కోసం అనేక పథకాలు శ్రీకారం చుట్టి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు అలాగే కా ర్యక్రమం పురస్కరించుకొని పాస్టర్ జేశ్వం మాట్లాడు తూ షేక్ శ్రీను తన సొంత ఖర్చుతో 20 మంది పిల్ల ల కు ఉచితంగా పాలకులు అందజేయడం చాలా అభి నందనీయం అన్నారు మాట్లాడే పెదవులు కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరీసా యొక్క సా మెతను ఉదహరిస్తూ మనం ఎంత పని చేసినా ఇ లాంటి సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా ముఖ్యం గా చిన్న పిల్లలకు ఇలాంటి సేవ చేయడం మనసుకు ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో షేక్. కొండ, షేక్. మౌలాలి, షేక్. సాయిబాబు, అంగన్వాడీ సిబ్బంది పి. భాగ్యలక్ష్మి, కే. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన ఓసి వర్గాలకు అండగా వైయ స్సార్ ఈబీసీ నేస్తం

### ఎమ్మెల్యే మొండితోక జగన్ మో హన్ రావు



నందిగామ జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి:నంది గా మ ప ట్ట ణం లో ని 4వవార్డులో కౌన్సిలర్ మారం అమర య్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికిము ఖ్య అతిథిగాఎమ్మెల్యే మొండితోక జగన్ మో హన్ రావు హాజరైవైయస్సార్ ఈబిసి లబ్ధిదారుల తో కలిసి ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రప టానికి పాలాభి షేకం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఈబిసి నేస్తం ద్వా రా 45 నుండి 60 ఏళ్ల లోపు ఉన్న రెడ్డి -కమ్మ -ఆర్య-వైశ్య- బ్రాహ్మణ -క్షత్రియ -వెలమల తో పాటు ఇతర వర్గాలకుచెందిన ఓసిఅక్కచెల్లెమ్మలకు ప్రతిఏటారూ. 15 వేల చొప్పున అదే అక్క చెల్లెమ్మలకు మూడేళ్లలో రూ. 45 వేల ఆర్థిక సహాయం చేస్తూ వారి కాళ్ళ మీద నిలబడేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని తెలిపారుఈ కా ర్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు, వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా"వై.యస్.ఆర్.కోవిడ్ కేర్ హాస్పిటల్ ను ప్రారం భిం చిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డా"వై.యస్.ఆర్ కో విడ్ కేర్ హాస్పిటల్ ను శాసనసభ్యుడు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు గురువారం ప్రారంభిం చారు ,అనంతరం ఆస్పత్రిలోని వార్డులను వైద్యులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ కోవిడ్ మూడవ దశ వ్యాప్తి వేగంగా ఉన్నందు న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,భౌతిక దూరం పా టిస్తూ – మాస్క్ లను ధరిస్తూ జాగ్రత్తలు పాటించాలని ,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకో వాలని సూచించారు. అదేవిధంగా కరోనా కట్టడికి ప్ర భుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అం దులో భాగంగానే కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు ,నం దిగామ కోవిడ్ కేర్ హాస్పిటల్ లో గతంలో మాదిరిగా నే ఆక్సిజన్ సదుపాయాలతో కూడిన బెడ్ లను ఏ ర్పాటు చేయడం జరిగిందని ,స్త్రీలకు -పురుషులకు వే రువేరుగా వార్డులను కేటాయించి ,వైద్యులు -వైద్య సిబ్బంది పర్యవేక్షణలో కోవిడ్ కేర్ సెంటర్ పనిచేస్తుం దన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో చంద్రశే ఖర రావు ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుడివా డ సాంబశివరావు ,ఆసుపత్రి సూపరిండెంట్ కమల ,నగ ర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ మార్గాని భరత్ రామ్ త్వరగా కోలుకోవాలి



అరసవెల్లి : ప్రజాపాలన ప్రతినిధి : అరసవెల్లి సూర్యనారాయణ మూర్తి నీ దర్శించుకుని దుంగ మీరా సురేష్ శ్రీమతి మంగ లక్ష్మి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కరోనా నుండి త్వరగా కోలుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలని మనసారా స్వామి వారిని కోరుకుని సూర్యనారాయణ మూర్తి ని దర్శించుకున్నారు.

# జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తారా.?

- మెడికల్‌షాప్‌లో మందులు కొంటే., కరోనాపాజిటివ్ రిపోర్ట్ ఇచ్చేస్తున్నారు..!?
- శాంపిల్ తీసుకోకుండానే.,శాంపిల్ తీసుకుంటున్నట్లు నమోదు.!?
- అంతకుమించి ఏకంగా పాజిటివ్ కేసని నిర్ధారణ - ఏం జరుగుతుంది.?,
- నిర్లక్ష్యమా.?, పొరపాటా ..? - పాజిటివ్‌గా నమోదయ్యే కేసులన్నీ ఇలాంటివేనా.?
- సరి చేసుకుంటారా..?, ఇలానే కొనసాగిస్తారా.?
- కరోనా నియంత్రణకై ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వారేనా?






చీరాల(ఒంగోలు) : ఒక మెడికల్ షాప్ లో మందులు కొనేందుకు మీరు వెళితే..,శాంపిల్ తీసుకున్నామని, మీకు శాంపిల్ ఐడి వస్తే, ఎలా ఉంటుంది.శాంపిల్ తీసుకోవడంతోపాటు, మీకు పాజిటివ్ వచ్చిందని పోలీసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఫోన్ చేస్తే ఎలా ఉంటుంది..?, ఆశ్చర్యపోవద్దు.., ఇది వాస్తవం.., ఇలానే కొన్ని రిపోర్టులు ఉన్నాయి.అది వైద్య శాఖ నిర్లక్ష్యమో, మెడికల్ షాప్‌ల యాప్ సాంకేతిక ప్రాబ్లమో తెలియదు కానీ, అకారణంగా మీకు పాజిటివ్ వచ్చింది అంటూ, పోలీసుల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది హడావుడి, బాధితుడి తోపాటు, బాధి త కుటుంబానికి పెనుశాపంగా మారి, మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నాయి. కరోనా మహమ్మారి నియంత్రణ లో, ప్రాణాలకు తెగించి దైవ సమానులుగా, పేరు పొందిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇప్పుడు తన రూట్ మార్చుకుందా.?,అని ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిం ది. లేక మెడికల్ షాపులపై పర్యవేక్షణ చేపట్టే డ్రగ్ ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యమా తెలియాల్సివుంది. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారు.?, కరోనా వచ్చింది అనే దానికన్నా, శాంపిల్ తీసుకోకుండానే, కరోనా పాజిటివ్ అని రిపోర్ట్ ఇచ్చిన, వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సందేహం కలిగేలా చేస్తుంది.కోవిడ్ బాధితులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను, విలువైన కిట్లను, ప్రభుత్వం నుండి అందే ప్రత్యేక సదుపా యాలను, సద్వినియోగ పరుస్తున్నారో, దుర్వినియోగ పరుస్తున్నారో అన్న అనుమానాలు ... జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి నిజ మైన రిపోర్టులను ఇచ్చేలా, డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్యఆరోగ్యశాఖ అధికారులను హెచ్చరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది, లేని పక్షంలో నిజంగా పాజిటివ్ కేసు అయినా నమ్మాలో లేదో అనే దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. తద్వారా అటువంటి ఉదాహరణలు, వంక చూపుతూ, నిజమైన పాజిటివ్ కేసులు ఉన్న పేషెంట్లు దాచి పెట్టి, పది మందికి వ్యాపించేందుకు పరోక్షంగా కారణం అయ్యే అవకాశాలు ఉన్నాయి .

– అసలు విషయం ఏమిటంటే..,వివరాల్లోకి వెళితే .., వేటపాలెం మండలానికి చెందిన ఒక వ్యక్తి, చీరాల నుండి వేటపాలెం వెళుతూ, దారిలో జాండ్రపేట శివాలయం వద్ద ,ఒక మెడికల్ షాప్ లో 24 వ తేదీ రాత్రి పది, పదిన్నర గంటల మధ్య, దగ్గు, జలుబు, గొంతు నొప్పి అని మందులు కొన్నాడు. మెడికల్ షాప్ అతను అతని పేరు వయసు, సెల్ నంబర్, నమోదు చేసుకున్నాడు. రాత్రి పదిగంటల 56 నిమిషాలకు, శాంపిల్ కలెక్షన్ డేట్ గా రికార్డులలో నమోదయ్యింది. అర్ధరాత్రి 11.40 కి., శ్యాంపిల్ ఐడి ఇది అని ఆ వ్యక్తి కి మెసేజ్ వచ్చింది. 25వ తేదీ ఉదయం ఆ మెడికల్ షాప్ కి వెళ్లి ఏంటి సార్ ఇలా మెసేజ్ వచ్చింది, కనీసం నేను శ్యాంపిల్ ఇవ్వకుండానే, శాంపిల్ ఐడి ఎలా వచ్చిందని, ఆ వ్యక్తి మెడికల్ షాప్ అతనిని అడిగాడు. మాకు ఏమీ తెలియదు సార్, సిపీ ఏపీ అనే యాప్‌లో, జలుబు దగ్గు వంటి లక్షణాలు ఉన్న వారు, మందులు తీసుకోవటానికి వస్తే ,వారి పేరు, వివరాలు నమోదు చేయాలని, అధికారులు మాకు ఆదేశాలిచ్చారు. నేను అలానే వివరాలు పంపాను, నాకేం తెలుసు అన్నాడు. 26వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 33 నిమిషాలకు, మళ్లీ అదే వ్యక్తికి మెసేజ్ వచ్చింది మీ శాంపిల్ ఐడి స్వీకరించడం జరిగింది అని. అతను తల పట్టుకున్నాడు గాని ఏమీ అర్థం కాలేదు. అదే రోజు సాయంత్రం 6 గంటల 12 నిమిషాలకు, పోలీసులు ఫోన్ చేశారు,మీకు పాజిటివ్ అంట కదా మీ అడ్రస్ చెప్పండి అని, ఆ పోలీస్‌కి జరిగిన విషయం చెప్పి, తెలిసిన వైద్య అధికారులతో మాట్లాడితే, డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ లోని కంట్రోల్ ఆఫీసుకు ఫోన్ చేయమని చెప్పారు. వారికి ఫోన్ చేస్తే మెడికల్ షాపులతో, మాకు సంబంధం లేదంటూ, ఏదైనా ఉంటే డిఎం అండ్ హెచ్ఓ తో మాట్లాడాలని ఫోన్ పెట్టేసారు. ఈలోగా రాత్రి 07:39 కి మెడికల్ షాపు ప్రాంతం ఉన్న జాండ్రపేట ఏరియా నుండి జాండ్రపేట ఏఎన్ఎం ఫోన్ చేసింది. మీకు పాజిటివ్ అంట కదా మీ అడ్రస్ చెప్పండి అని శాంపిల్ ఇవ్వకుండా, పాజిటివ్ అని ఎలా చెబుతారమ్మ అని జరిగిన విషయాన్ని చెప్పి అడిగితే, మేమేమీ చేయలేం సార్, మా లాగిన్ లో వచ్చింది, మేము మీ పంచాయతీ ఏఎన్ఎంకి పంపిస్తామని చెప్పింది.మా లాగిన్ లో మేము క్లియర్ చేయకపోతే మీరేం చేస్తున్నారంటూ, మా అధికారులు మమ్మల్ని అడుగుతారు సార్, మేం ఏమి చెప్పుకోవాలి అంటూ, సమాధానము ఇవ్వగా, ఆ వ్యక్తి కి, ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో ఉండిపోయాడు.

– అనుమానించాల్సిన అంశాలివి..!

రాత్రి పదీ పదిన్నరగంటల మధ్య, చీరాల మండలం జాండ్రపేటలో మందులు కొన్న వ్యక్తి వివరాలు, శాంపిల్ తీసుకున్నట్లుగా అదే రోజు రాత్రి పది గంటల 56 నిమిషాలకు, ఒంగోలు రిమ్స్ లో ఎలా నమోదు అవుతుంది.?, శాంపిల్ ఐ డి ., 11 గంటల40 నిమిషాలకు ఎలా క్రియేట్ అవుతుంది.అసలు శాంపిల్ తీసుకోకుండా, ఏకంగా పాజిటివ్ అని రిపోర్టు ఎలా ఇవ్వగలుగుతారు.? దీనికితోడు పాజిటివ్ కేసులు వివరాలను, కనీసం ఆధార్‌కార్డు నంబర్లు కూడా లేకుండా, ఆధార్ కార్డు నెంబరు స్థానంలోనూ, ఫోన్ నెంబర్ స్థానంలోనూ ఒకే నంబర్ నమోదు చేస్తూ, కొన్నిసార్లయితే ఏదో ఒక నెంబర్ నమోదు చేస్తూ, వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఏమిటి.?

– ఎదురయ్యే ఇబ్బందులు ఇవి..!

పాజిటివ్ కేసు అనగానే, వైద్య ఆరోగ్యసిబ్బంది ఇంటికి రావటం, ఆ హడావుడి చూసి ఇరుగుపొరుగు వాళ్ళు చెవులు కొరుక్కోవడం, ఇతనిని అంటరానివాడిగా దూరంగా ఉంచటం, ఒక్క మాటలో చెప్పాలంటే కరోనా వచ్చింది అనే దానికన్నా, ఇరుగుపొరుగువారి హేళన చూపులు మనిషిని మానసికంగాకృంగిపోయేలా చేస్తాయి.ఎవరో ఒకరిద్దరు చేసిన నిర్లక్ష్యపు చర్యలకు, ప్రాణాలకు తెగించి కాపాడే వారియర్స్‌గా పేరు పొందిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మాట పడాల్సిందేనా..? లేక ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. అసలు శాంపిల్ ఇవ్వకుండా, పాజిటివ్ నమోదయిన వాడి పరిస్థితి ఏంటో అధికారులే అర్థం చేసుకో వాలి. తప్పుగా నమోదైన రిపోర్ట్, ఒకేసారి ఎస్పి ఆఫీస్‌కి, వైద్యఆరోగ్యశాఖ సిబ్బందికి, వెళ్లిపోవడం వలన, చేయనితప్పుకు శిక్ష అనుభవించిన వాడిలా, ఆ వ్యక్తి నరకయాతన అనుభవించాల్సిందేనా.?,అయినా మరీ చిత్రమైన విషయం ఏమిటంటే.., చీరాలమండల ప్రాంతవాసి శాంపిల్, అర్ధరాత్రి ఒంగోలు రిమ్స్‌లో తీసుకున్నట్లు రావటం, గణతంత్రదినోత్సవ సెలవురోజున మధ్యాహ్నం12 గంటల33 నిమిషాలకు, శాంపిల్ స్వీక రించినట్లు మెసేజ్ రావటం, సాయంత్రానికి రిపోర్టు రావడం, చిత్రవిచిత్రానికి దర్పణంగా నిలుస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణ మేమేల్కొని, ఇటువంటి తప్పులు జరగకుండా, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతారో, లేక తప్పుడు రిపోర్టులు ఇస్తూ, సగటు మనిషి జీవి తంతో ఆడుకుంటారో.. జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులే తేల్చాలి.



గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో జరిగిన సర్నాల వెంకన్నబాబు, స్వప్నల కుమార్తె దివ్యశ్రీ పుష్పాలంకరణ వేడుకకు శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ గారి ప్రతినిధులుగా హాజరై దివ్యశ్రీని ఆశీర్వదించిన మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు.

## కడపలోని రాజం పేటకు వీరబ్రహ్మేంద్రస్వామి పేరు పెట్టి జిల్లా గా ప్రకటించాలి




చిలకలూరిపేట:(ప్రజా పాలన) భవిష్యత్తులో జరగబోయే విషయాల గురించి కాల జ్ఞానం ద్వారా ఆనాడే చెప్పిన మహనీయులు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి తుర్లపాటి వెంకట నగేష్ అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వీరబ్రహ్మేంద్ర స్వామి గురించి, కళ్ళకు కట్టినట్లుగా సినిమా తీసి ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఖ్యాతిని తెలియజేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు.నూతనంగా ఏర్పడే జిల్లాలో భాగంగా రాజంపేట జిల్లా కు వీరబ్రహ్మేంద్రస్వామి పేరు పెట్టీ అలాంటి మహనీయులను, ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకోనేలాగా ఉండాలంటే రాజంపేట జిల్లా కు వీరబ్రహ్మేంద్రస్వామి పేరు పెట్టాలిని ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డిని వారు కోరారు.అలాగే బ్రహ్మం మఠన్ని టూరిజం ద్వారా అభివృద్ధి చేయ్యలని ఆయన పేర్కొన్నారు..

## గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి విజయవాడ జిల్లా తోనే సాధ్యం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి27: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో ఈ రోజు లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నందిగం వెంకటేశ్వరరావు(స్వామి) అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించి గన్నవరం నియోజకవర్గం లోని విజయవాడ రూరల్ మండలం తోపాటు బాపులపాడు, ఉంగుటూరు మండలాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కాకుండా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో కలపాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష కార్యాచరణ కమిటీ కన్వీనర్,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ జాతీయ రహదారి 16 కు అనుకుని గన్నవరం నియోజకవర్గం లోని విజయవాడ రూరల్ మండలం విజయవాడ పట్టణం లో అంతర్భాగంగా ఉందని గన్నవరం,ఉంగుటూరు, బాపూలపాడు మండలాలు కూడా అతి సమీపంలో విజయవాడ కు దగ్గరగా ఉన్నాయని ఈ పరిస్థితిలో గన్నవరం నియోజకవర్గానికి చాలా దూరం లో ఉన్న మచిలీపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసే కృష్ణాజిల్లాలో కలపడం సహేతుకం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించి కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఒక జిల్లాకు 8 అసెంబ్లీ నియోజకవర్గాలు మరొక జిల్లా కు 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చిన మాదిరిగా కృష్ణా జిల్లాలో కూడా ప్రజల సౌకర్యార్థం విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేసే ఎన్టీఆర్ జిల్లాలో గన్నవరం లోని నాలుగు మండలాలు చేర్చి విజయవాడ జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, మచిలీపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసే జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లాకేంద్రం మార్పు కోరుతూ తెదేపా కాగడాల ర్యాలీ



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను తక్షణమే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున కాగడాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నుండి శివాలయం సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నరసాపురంను జిల్లా కేంద్రంగా తక్షణమే ప్రకటించాలని నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నేతలు రాయుడు శ్రీరాములు, గుబ్బల నాగరాజు, కొప్పాడ రవీంద్రనాథ్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కోరాడ పాపారావు, శంకు భాస్కర నాయుడు, తాడివాడ రమేష్, బర్రె మురళి, పెండ్ర శ్రీను, మహిళా నేతలు కొలచన పద్మ, పెమ్మాడి శ్రీదేవి, తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చందాపురం దర్గా గంధం ఊరేగింపు



నందిగామజనవరి 27ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ శివారు చందాపురం దర్గా హజరత్ సయ్యద్ బాలే మ స్తాన్ షావలీ వారి 37వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. గురువారం సాయంత్రం సయ్యద్ బాలే మస్తాన్ వలీగంధం, ఉర్దు స్కూల్ వద్ద గల దర్గా ముజవర్ సయ్యద్ సర్ధార్ ఇంటి నుండి బ్యాండ్ ,సన్నాయి మేళములతో భారీ లైటింగ్ తో "గంధం ఊరే గింపు" బయలు దేరింది. 28వ తేదీన శుక్రవారం సాయంత్రం దర్గా వద్ద "దీపారాధన" జరుగుతుందని ద ర్గా కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ పిఠాన్ మేస్త్రి తెలి పారు. ఈ ఉర్సు ఉత్సవాలలో షమీర్, నాగుల మీరా (నాగి), జాని మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై హరి ప్రసాద్ మరియు సిబ్బంది



పెనుగంచిప్రోలుజనవరి 27 ప్రజాపాలనప్రతినిధి:పె నుగంచిప్రోలు నుంచి ముళ్లపాడు వెళ్లి రహదారి పై ఫి నిషింగ్ రాళ్లు అడ్డుగా ఉండటం తో వాహనాలు దారు లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారుగత మూడు రోజుల నుంచి రోడ్డు పై అడ్డుగా ఉండటం తో వాహ నదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారుమూడు రోజుల నుంచి ఏ అధికారులు స్పందించకపోవడంతో నేడు పెనుగంచిప్రోలు ఎస్సై హరి ప్రసాద్ మరియు సిబ్బందితో రోడ్డు పై అడ్డుగా ఉన్న ఫినిషింగ్ రాళ్లను తొలగించి ప్రమాదాల కు గురికాకుండా చర్యలు చేప ట్టారుహరిప్రసాద్ మరియు పోలీసుల సిబ్బంది కి స్థా నికులు అభినందనలు తెలిపారు

## కొత్త జిల్లాల సంఖ్య పెంపు కి సంఘీభావ యాత్ర నిర్వహించారు




పొన్నూరు జనవరి27 (ప్రజా పాలన ప్రతినిధి) : పరిపాలన సౌలభ్యం కోసం అధికార వికేంద్రీకరణ కోసమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాల సంఖ్య పెంచారని గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి సంఘీభావ యాత్ర చేపట్టిన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. జిల్లాల సంఖ్య పెంపు కి సంఘీభావంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పొన్నూరు ఐల్యాండ్ సెంటర్ వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్య పెంచాలని గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు చేసింది శూన్యం అని ఎద్దేవా చేశారు. గత పాలకులు అభివృద్ధి పేరుతో ప్రచారం నిర్వహించారు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని ఆయన అన్నారు.

## ఉద్యమానికి ఉద్యోగుల సహకారం అవసరం: ఎన్‌జిఓ అధ్యక్షులు శివకుమార్



కావలి జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి : ఉద్యమానికి ఉద్యోగుల సహకారం అవసరమని ట్రెజరీ ఉద్యోగులు అందరు సహకరించాలని గురువారం కావలి డివిజన్ ఖజానా కార్యాలయానికి కావలి ఎన్‌జిఓ అధ్యక్షులు శివకుమార్ మరికొంతమంది ఉద్యోగులతో కలిసి వచ్చి ట్రెజరీ కార్యాలయాన్ని మూసి వేసి తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పిఆర్‌సిని రద్దు చేయాలని, నూతనంగా ఇచ్చే జీతాలను తీసుకోవద్దని తీసుకునే విధంగా ప్రభుత్వం బిల్లులు చేసేందుకు సిద్ధమయ్యారని వాటిని నిలుపుదల చేయాలని ఆయన ఖజానా ఉద్యోగులను కోరారు. తమ జీతాలలో 1000రూపాయిలు తగ్గినా తాము ఒప్పుకునే పరిస్థితి లేదని నూతనంగా ఇచ్చే జీఓల ప్రకారం తమ జీతాలలో ఒక్కొక్కరికి సుమారు 2వేల నుంచి 10వేల రూపాయిల దాకా తగ్గే అవకాశాలు ఉన్నాయని దానిని మేము అంగీకరించమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘాల నాయకులు, ఉద్యోగులు అందరు కలిసి గత పదిరోజుల నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ట్రెజరీ ఉద్యోగులు తమకు మద్దతు ఇచ్చి పనులు నిలిపివేయాలని కోరారు. మనమంతా ఉద్యోగస్తులమే కాబట్టి కొత్తగా ఇచ్చే జీతాలు మాకొద్దని పాత జీతాలే తమకు కావాలని తాము ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.



## ఈసారైనా చిరంజీవిని అధికారికంగా ఆహ్వానిస్తారా..?



ఆంధ్రప్రదేశ్ లో సినిమా టిక్కెట్ ధరల అంశం మీద చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. టికెట్ రేట్లను తగ్గించడంపై పలువురు సినీ ప్రముఖులు అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేసింది. అధికారులు మరియు ఇండస్ట్రీ సభ్యులతో కూడిన ఈ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే రెండుసార్లు సమావేశం జరిగింది. ఇందులో చిత్ర పరిశ్రమలోని సమస్యలను తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.ఏపీ హైకోర్టు ఆదేశాలతో సినిమా టిక్కెట్ ధరల అంశంపై సర్కారు నియమించిన కమిటీ మరోసారి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 2వ తేదీన అమరావతిలో ఈ మీటింగ్ జరగనుందని సమాచారం. ఈ మేరకు ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లుతో పాటు ప్రేక్షకుల సంఘం తరపున కొంత మందికి ఆహ్వానం పంపనున్నారు. ఫిబ్రవరి 10వ తేదీన టికెట్ రేట్ల వ్యవహారంపై హైకోర్టులో తదుపరి విచారణ జరగనున్న నేపథ్యంలో ఈలోపే కమిటీ నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.సినిమా టికెట్స్ ఇష్యూతో ఏపీ ప్రభుత్వానికి టాలీవుడ్ కు మధ్య కోల్డ్ వార్ జరుగుతుందనే విధంగా పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సీనియర్ హీరో చిరంజీవి భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టిక్కెట్ రేట్ల అంశంతో పాటు చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించినట్లుగా చిరు తెలిపారు. వారం పది రోజుల్లో అందరికీ ఆమోదయోగ్యమైన కొత్త జీవో వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు అక్కినేని నాగార్జున సైతం ఇండస్ట్రీలోని సమస్యలపై చర్చించేందుకు ఏపీ సీఎంతో తన మిత్రుడు చిరంజీవి భేటీ అయ్యారని పేర్కొన్నారు. చిరంజీవి వెళ్తే సమస్య పరిష్కారం అయినట్లేనని అన్నారు. కానీ సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నాని మాత్రం సీఎంతో చిరంజీవి భేటీ కుశల ప్రశ్నల కోసమేనని అన్నారు. సీఎం భోజనానికి పిలిస్తే చిరంజీవి వెళ్లారని చెప్పిన మంత్రి.. సినిమా టికెట్లకు సంబంధించిన సంప్రదింపులు సచివాలయంలో జరుగుతాయి కానీ.. ఇంట్లో జరుగుతాయా అని ప్రశ్నించారు. దీంతో ఇండస్ట్రీలో కలకలం రేగింది.జగన్ తో సమావేశం ఎంతో సంతృప్తికరంగా జరిగిందని.. అన్ని అంశాలపై సానుకూల నిర్ణయం వస్తుందనే భరోసా ఏర్పడిందని చిరంజీవి గొప్పగా చెప్పారు. దీంతో సీఎం జగన్ – చిరంజీవి భేటీ తర్వాత ఇండస్ట్రీలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అందరూ భావిస్తున్న సమయంలో మంత్రి వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. మెగాస్టార్ ని పిలిచి అవమానించారా? అని అభిమానులు కామెంట్స్ చేశారు.ఏపీ ప్రభుత్వం ఆహ్వానం మేరకు సినిమా ఇండస్ట్రీలో సమస్యలపై మాట్లాడేందుకే చిరంజీవి వెళ్లారని ఏపీ సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన నాగార్జున సైతం.. మంత్రి వ్యాఖ్యల తర్వాత సైలెంట్ గా ఉన్నారు. మరో వారంలో ప్రభుత్వ కమిటీ టికెట్ ధరల విషయమై మళ్ళీ సమావేశం అవుతోంది. ఈ భేటీకి ఇండస్ట్రీ తరపున చిరంజీవిని అధికారికంగా ఆహ్వానం పంపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.కాకపోతే కరోనా సోకడంతో చిరు ప్రస్తుతం క్వారంటైన్ లో ఉన్నారు. ప్రభుత్వం నుంచి పిలుపు వచ్చినా హాజరవుతారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఏది ఏమైనా వీలైనంత త్వరగా ఈ సమస్య ఓ కొలిక్కి వస్తే విడుదలకు సిద్ధమవుతున్న పెద్ద సినిమాలకు మేలు జరుగుతుందని సినీ అభిమానులు భావిస్తున్నారు

## చరణ్ - శంకర్ ల నుంచి క్రేజీ అప్ డేట్



మెగా పవర్ స్టార్ లైనప్ మామూలుగా లేదు. జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రంఆర్ ఆర్ ఆర్. ఇందులో తొలిసారి యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలిసి రామ్ చరణ్ నటించారు. భారీ మల్టీ స్టారర్ గా దేవవ్యాప్తంగా క్రేజ్ ని సొంతం చేసుకున్న ఈమూవీ భారతీయ సినీ తెరపై వండర్స్ ని క్రియేట్ చేస్తుందని దేశ వ్యాప్తంగా వున్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ అనివార్య కారణాల వల్ల వాయిదాపడి మార్చి లేదా ఏప్రిల్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఇప్పటికే మేకర్స్ రెండు రిలీజ్ డేట్ లని కూడా ప్రకటించారు. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరో క్రేజీ ప్రాజెక్ట్ లో నటిస్తున్న విషయం తెలిసిందే.దిగ్రేట్ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్ లో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమకాలీన రాజకీయ అంశాల నేపథ్యంలో సెటైరికల్ మూవీగా రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ ప్రకటించడమే ఆలస్యం వెంటనే పూజా కార్యక్రమాలతో సినిమాని ప్రారంభించేశారు కూడా.ప్రస్తుతం ఈ మూవీ కోసం చెన్నైలో కీలక సెట్ లని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీ తదుపరి షెడ్యూల్ ప్రారంభం కాబోతోంది. కాన్సెప్ట్ పోస్టర్ తో ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసిన మేకర్స్ ఈ మూవీ విషయంలో ప్రతీ విషయాన్ని చాలా ప్రత్యేకంగా తీసుకుంటున్నారట. దిల్ రాజు బ్యానర్ కు 50వ సినిమా కావడం అంతే కాకుండా హీరో రామ్ చరణ్ దర్శకుడు శంకర్ లకు ఇది 15వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ ని మరింత ప్రత్యేకంగా చాలా ప్రత్యేకతలతో తెరపైకి తీసుకురానున్నారట. ఇదిలా వుండగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ ని త్వరలోనే రిలీజ్ చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఫస్ట్ లుక్ రిలీజ్ కు డేట్ కూడా ఫిక్స్ చేసినట్టుగా చెబుతున్నారు. మార్చి 27న మెగా పవర్ స్టార్ పుట్టిన రోజు వేడుకలు జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట.ఇక గుడ్లక్ సఖి ప్రీరిలీజ్ ఈవెంట్ లో నిర్మాత దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రానున్న 12 నెలల్లో రామ్ చరణ్ నుంచి బ్యాక్ టు బ్యాక్ మూడు హైలెవెల్ యాక్షన్ ప్యాక్డ్ మూవీస్ రాబోతున్నాయని అవి ఆర్ ఆర్ ఆర్ ఆచార్య ఆర్ సి 15 అని.. అభిమానులు రెడీగా వుండాలని స్పష్టం చేశారు. ఈ సినిమాలతో రామ్ చరణ్ ట్రీట్ ఇవ్వబోతున్నారని దిల్ రాజు తెలిపారు. దీంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. శంకర్ – చరణ్ ల చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా హీరోయిన్ గా బాలీవుడ్ క్రేజీ లేడీ కియారా అద్వానీ నటిస్తోంది.

## సూర్య సినిమాలన్నీ అమెజాన్ ప్రైమ్ లోనేనా!



కరోనా రాకతో ఓటీటీ విస్తరించిన విధానం గురించి తెలిసిందే. భవిష్యత్ ఎంటర్ టైన్ మెంట్ అంతా కూడా ఓటీటీ కే అంకితమని క్లారిటీ వచ్చేసింది. దీంతో హీరోలు..దర్శక..నిర్మాతలు ఓటీటీకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి కంటెంట్ ని వాటికి అమ్మడానికే ఆసక్తిచూపిస్తున్నారు. ఈ వరుసలో కోలీవుడ్ హీరో సూర్య ముందు కనిపిస్తున్నాడు. సూర్య హీరోగా నటించిన గత రెండు చిత్రాలు సర్రైె పట్టు జైభీమ్ చిత్రాలు నేరుగా అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. రెండు చిత్రాలు సూర్య సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ పై నిర్మాణం జరగడంతో తెలివిగా ఓటీటీ రిలీజ్ కి వెళ్లిపోయారు.ఆ రెండు చిత్రాలు అక్కడా పెద్ద సక్సెస్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సూర్య తాజాగా ఓటీటీ సంస్థ అమెజాన్ తో బిగ్ డీల్ కుదర్చుకున్నట్లు ఓ ఇంటర్వ్యూ ద్వారా వెలుగులోకి వచ్చింది. తన నిర్మాణం సంస్థలో తెరకెక్కే సినిమాలు ..ఇతర కంటెంట్ మొత్తం అమెజాన్ ప్రైమ్ లోనే రిలీజ్ చేసేలా ఒప్పందం చేసుకున్నట్లు హింట్ ఇచ్చారు.సినిమాలు థియేటర్ రిలీజ్ కన్నా ఓటీటీ రిలీజ్ అయితే సేఫ్ గా ఉంటామని సూర్య..తన టీమ్ నిర్ణయించుకుని ఓటీటీతోనే ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికి ఓటీటీ ముందుకొస్తున్న నేపథ్యంలో సదరు సంస్థతో కలిసి ఆ రకంగాను ముందుకెళ్లాలని సూర్య నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఓటీటీ రిలీజ్ ద్వారా తన కంటెంట్ వరల్డ్ వైడ్ పక్కాగా రీచ్ అవుతుందని...2 డీ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మించే కంటెంట్ పాన్ ఇండియాకి రీచ్ అవ్వాలంటే ఓటీటీనే ఉత్తమ మార్గం అని సూర్య టీమ్ సైతం బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇది మంచి ఐడియానే.ఇటీవలే బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఓ కార్పొరేట్ ఓటీటీ సంస్థతో 400 కోట్ల రూపాయాల డీల్ కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఇంకా మరెంతో మంది హీరోలు..నిర్మాతలు ఇదే మార్గంలో వెళ్లడానికి ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా సూర్య తీసుకున్న నిర్ణయాన్ని బట్టి ఆయన కొత్త చిత్రం ఎతుర్కుం తునింధవన్ కూడా అమెజాన్ ప్రైమ్ లోనే రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రానికి పాండిరాజన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.

## పుట్టబోయే పిల్లల కోసం రూ. 150 కోట్లతో ప్లాన్



బాలీవుడ్ హాట్ బ్యూటీ ప్రియాంక చోప్రా గ్లోబల్ బ్యూటీగా నిలిచింది. హాలీవుడ్ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లను చేస్తూ బిజీ బిజీగా గడిపిన ఈ అమ్మడు యూఎస్ కు చెందిన నిక్ జోనస్ ను వివాహం చేసుకుంది. తనకంటే పదేళ్ల చిన్న వయసు వ్యక్తి అయిన నిక్ తో ప్రియాంక ఎలా నెట్టుకు వస్తుంది.. అసలు వీరిద్దరు కలిసి జీవితం ఎంత మేరకు సాగించగలరు అనే అనుమానాలు వ్యక్తం చేశారు. కాని అనూహ్యంగా వీరిద్దరి పెళ్లి అయ్యి నాలుగు ఏళ్లు అయ్యింది.. ఇప్పుడు వీరిద్దరు తల్లిదండ్రి కూడా అయ్యారు. నాలుగు ఏళ్లుగా వీరిద్దరు ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. వీరిద్దరు పుట్టబోయే పిల్లల కోసం చాలా ప్లాన్ చేశారట. తాజాగా అమెరికన్ మ్యాగజైన్ లో ప్రచురితం అయిన కథనం ప్రకారం ప్రియాంక చోప్రా మరియు నిక్ దంపతులు పుట్టబోయే పిల్లల కోసం ముందస్తు ప్లాన్ చేశారట. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో దాదాపుగా 150 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అత్యంత విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేయడంతో పాటు దాన్ని తమ అభిరుచికి తగ్గట్లుగా మూడు నెలల పాటు కష్టపడి రినోవేషన్ కూడా చేయించారట. పిల్లలు పుట్టి వారు పెద్ద వారు అయ్యే వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి అన్ని అవసరాలు అందులో ఉండే విధంగా ప్రియాంక నిక్ లు ప్లాన్ చేసి మరీ ఆ ఇంటి నిర్మాణం చేపట్టారు అంటూ సదరు కథనంలో పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు మరియు వారి ఇతర అవసరాలను ముందుగానే ఊహించి వారి అవసరాలకు తగ్గట్లుగా నిర్మాణం చేయడం అంటే మామూలు విషయం కాదు. సరోగసి ద్వారా ఇప్పటికే తల్లిదండ్రులు అయిన వీరిద్దరు ముందు ముందు మరో బిడ్డకు కూడా జన్మనిచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రియాంక తల్లి అయిన నేపథ్యంలో అనుష్క శర్మ శుభాకాంక్షలు తెలియజేసింది. నిద్ర లేని రాత్రులు అనుభవించేందుకు సిద్దంగా ఉండు అంటూ స్వీట్ వార్నింగ్ ఇవ్వడంతో పాటు మాతృత్వంను ఆస్వాదించు అంటూ తనదైన శైలిలో కామెంట్ చేసింది. ఇంకా బాలీవుడ్ కు చెందిన ప్రముఖులు పలువురు కూడా ప్రియాంక చోప్రాకు అభినందనలు తెలియజేశారు. అయితే కొందరు మాత్రం సరోగసి ద్వారా కాకుండా గర్భందాల్చి బిడ్డకు జన్మనిచ్చి ఉంటే బాగుండేది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఎలా బిడ్డకు జన్మనిచ్చినా కూడా ఆ బిడ్డ కు తల్లిదండ్రులు మీరు కనుక మీరు ఇద్దరు కూడా ఇప్పుడు ఆ బేబీ బాధ్యత సక్రమంగా చూసుకుంటారని ఆశిస్తున్నాం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. పుట్టబోయే పిల్లల కోసం 150 కోట్లు ఖర్చు చేసిన ప్రియాంక చోప్రా మరియు నిక్ లు ముందు ముందు వారి బాగోగులకు అత్యధికంగా ఖర్చు చేస్తారని అంతా నమ్ముతున్నారు. మంచి దంపతులుగా పేరు దక్కించుకున్న వీరు ఖచ్చితంగా మంచి తల్లిదండ్రులుగా పేరు దక్కించుకుంటారనే నమ్మకంను కూడా ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు.

### నెట్ ఫ్లిక్స్ లో "శ్యామ్ సింగ రాయ్" సెన్సేషన్.!




నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా "శ్యామ్ సింగ రాయ్" కోసం అందరికీ తెలిసిందే. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రాహుల్ సంకృత్యన్ తెరకెక్కించిన ఈ చిత్రం పునర్జన్మల నేపథ్యంలో తెరకెక్కి నాని కెరీర్ లోనే మరో మరపురాని హిట్ గా నిలిచింది. మరి థియేటర్స్ లో సాలిడ్ హిట్ గా నిలిచిన ఈ చిత్రం రీసెంట్ గానే దిగ్గజ ఓటిటి స్టీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కి వచ్చింది.మరి రావడంతోనే ఈ సినిమా భారీ వ్యూవర్ షిప్స్ తో మంచి రెస్పాన్స్ ని కూడా కొల్లగొట్టగా.. వారు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా పెర్ఫామెన్స్ ఏ రేంజ్ లో ఉందో వెల్లడించారు. టాప్ 10 నాన్ ఇంగ్లీష్ సినిమాల జాబితాలో "శ్యామ్ సింగ రాయ్" సినిమా మాత్రమే టాప్ 3 లో నిలిచి ఏకైక ఇండియన్ సినిమాగా నిలిచింది.మరి అంతే కాకుండా ఈ సినిమాని నిన్నటికి 35 లక్షల 90 గంటలకి పైగా వ్యూవర్స్ స్ట్రీమింగ్ చేసినట్టు తెలిపారు. ఈ రకంగా సెన్సేషనల్ రెస్పాన్స్ తో టాప్ 3 లో ఈ సినిమా నిలిచింది. ఇక ఈ చిత్రంలో సాయి పల్లవి మరియు కృతి శెట్టి లు హీరోయిన్స్ గా నటించగా నిహారిక ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com